తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 29 సెప్టెంబర్ 2024 | పేజీలు-20

## ఉచిత దంత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**-స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం**



**పటాన్ చెరు సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి)**

ఉచిత దంత పరీక్షల సేవ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని స్టార్ కిడ్స్ స్కూల్ యజమాన్యం తెలిపారు. ఆదివారం రోజు ఉదయం అన్నారంలోని స్టార్ కిడ్స్ పాఠశాల ఆవరణలో ఇండో అమెరికన్ దంత వైద్యశాల (ఆసుపత్రి) ఆధ్వర్యంలో ఈ ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు.

# చెర వీడిన 30 కోట్ల ప్రభుత్వ భూమి

**- అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేసి ఐదెకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న మొయినాబాద్ రెవెన్యూ అధికారులు**

**- ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే జైలుకు పంపిస్తామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరిక**






**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

కనకమామిడి గ్రామ శివారులోని కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 510/పి విస్తీర్ణం 05ఎకరాల భూమిని రాత్రికి రాత్రే కబ్జా చేసి, ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ (ఫ్రీ కాస్ట్ వాల్ ను) నిర్మించి అందులో గదులు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ నిన్న మండల గిర్దవరి సుజిత్ రెడ్డి, సర్వేయర్ బి. జలజ లను విచారణ చేసి వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి ప్రక్కన ఉన్న సర్వే నెం.261 పట్టా భూమి పేరు చెప్పి ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి అట్టి భూమిని కబ్జా చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసి, గదులు నిర్మించారని,లే అవుట్ వేసి ప్లాట్స్ గా అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని నిర్ధారించుకున్న రెవెన్యూ అధికారులు ఆ భూమి చుట్టూ వేసిన అక్రమ నిర్మాణాలు ఫ్రీ కాస్ట్ ఫెన్సింగ్ ను, గదులను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. బాధ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు మండల గిర్దావర్ సుజీత్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్, భరత్, మహేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించాలి

**- కిమ్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రావు**

**- ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా**

**- ఫెర్టిప్రొటెక్ట్ 2024 కాన్ఫరెన్స్ ప్రారంభం**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

: సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉందని ముఖ్య అతిథి కిమ్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీ భాస్కర్ రావు తెలిపారు. 'ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా – ఫెర్టిప్రొటెక్ట్ 2024' 11వ అంతర్జాతీయ వార్షిక సమావేశం బేగంపేటలోని హోటల్ వివంత్లో శనివారం నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ ఆదివారం కూడా జరగనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నలుమూలల నుంచి విచ్చేసిన సంతానోత్పత్తి నిపుణులను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని తెలిపారు.సంతానోత్పత్తి సంరక్షణలో జ్ఞానం,పరిశోధనలను పంచుకోవడానికి ఈ సదస్సు విభిన్న నిపుణుల సమూహాన్ని ఒకచోట చేర్చిందన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడంలో కృషి చేసిన డాక్టర్ వైజయంతికి అభినందనలు తెలిపారు. మన దేశంలో నెట్‌వర్క్ చేయడానికి, వినూత్న పరిష్కారాలకు, రోగుల సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు.

- మిగతా2లో

# ఈ మార్క్ చూస్తే వణుకుతున్న హైదరాబాదీలు

**ఉప్పల్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

భాగ్యనగరంలో చెరువులు, నాలాలు, పార్కుల సమీపంలో ఉండే ఇళ్ల యజమానులు హైడ్రా పేరు చెబితేనే వణికిపోతున్నారు. ఎప్పుడు ఏ బుల్డోజర్ వచ్చి తమ ఇంటిని కూల్చేస్తుందోనని భయంతో వణికిపోతున్నారు. ఈ భయానికి తోడు నగరవాసుల్లో కొత్త ఆందోళన ఒకటి మొదలైంది. ముఖ్యంగా మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై తాజాగా అధికారులు అర్ బీ యెక్స్ అనే గుర్తు వేస్తున్నారు. సర్వే పేరుతో అనేక ఇళ్లపై ఈ గుర్తు వేశారు.ముందుగా సర్వే చేపట్టి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో వచ్చే ఇళ్లకు ఇలా ఆర్ బి ఎక్స్ అని రాస్తున్నారని ఆ తర్వాత పోలీస్ బందోబస్తుతో బుల్డోజర్లతో వచ్చి తమ ఇళ్లను కూల్చేస్తారని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అసలు ఈ ఆర్ బి ఎక్స్ అంటే ఏంటో తెలుసుకుందాం హైడ్రా అధికారులా?మూసీ నది పరివాహక ప్రాంతంలో రెండుమూడు రోజులుగా కొందరు అధికారులు పర్యటిస్తున్నారు. మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై ఆర్ బి ఎక్స్ అని పెద్ద అక్షరాలతో పెయింట్ వేస్తున్నారు. తమ ఇళ్లను కూల్చేందుకు అధికారులు సర్వే చేసి నంబర్ వేస్తున్నారంటూ స్థానికులు భయపడి అధికారులపై తిరగబడుతున్నారు. అయితే, మార్కింగ్ వేస్తున్న వారు హైడ్రా అధికారులు కాదు. వారు రెవెన్యూ శాఖకు చెందిన వారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది




పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించి ఇళ్లపై అర్ బి ఎక్స్ అని ఆర్బీఎక్స్ అంటే రివర్ బెడ్ ఎక్స్‌ట్రీం అంటే పునరావాసం కల్పించాల్సిన ఇల్లు అని అధికారులు తెలిపారు.

# సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించాలి

-**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఫెర్టిప్రొటెక్ట్ 2024 ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ఫెర్టిలిటీ సెంటర్ హెడ్, మదర్‌టోబ్ ఫెర్టిలిటీ సెంటర్ డైరెక్టర్ (హైదరాబాద్) డాక్టర్ ఎస్ వైజయంతి మాట్లాడుతూ ఈ సదస్సులో అంతర్జాతీయ నిపుణుల నుంచి విలువైన విషయాలు పొందే అవకాశం ఉందన్నారు. సంతానోత్పత్తి సంరక్షణ, ఆంకోఫెర్టిలిటీ రంగంలో సంతానోత్పత్తి సంరక్షణ అనేది పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణలో చాలా కీలకమైన అంశంగా మారిందన్నారు. క్యాన్సర్, ఇతర వైద్య పరిస్థితులతో బాధపడుతున్న యువ రోగులకు భవిష్యత్తులో సంతానోత్పత్తిని బలహీనపరిచే అవకాశం ఉందని చెప్పారు. ఎగ్ ఫ్రీజింగ్, అండాశయ కణజాల క్రియోప్రెజర్వేషన్, స్పెర్మ్ సంరక్షణలో పురోగతితో.. ఎక్కువ మంది తమ పునరుత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీసే కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సలకు ముందు సంతానోత్పత్తిని పొందే అవకాశం ఉందన్నారు. ఒక దశాబ్దం క్రితం చూసిన దానితో పోలిస్తే తక్కువ ఎగ్ కౌంట్తో ఉన్న స్త్రీలను ఎక్కువగా చూస్తున్నామన్నారు. ఈ ధోరణి ఆందోళనకరంగా ఉందన్నారు. సరైన సమయంలో ఎగ్ ఫ్రీజింగ్ వల్ల గర్భధారణకు అవకాశం ఉంటుందన్నారు. కాని పక్షంలో సాధ్యం కాదన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకం భగత్ సింగ్ ఆశయాలు

- డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు
- మతతత్వ ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవాలి
- భక్తి, భుక్తి పేరుతో దేశభక్తి, జాతీయతకు కొత్త అర్థాలు
- యువత, విద్యార్థులు ఉద్యమించడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి

**యాచారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

భగత్ సింగ్ ఆలోచనలు ఆశయాలు ప్రశ్నించే తత్వంతో పాటు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మాల్ ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ 116వ జయంతి వేడుకల సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ.. నేడు అధికారం చేపట్టిన నాయకులు, భక్తి, భుక్తి పేరుతో దేశభక్తి, జాతీయతకు కొత్త అర్థాలు చెపుతున్నారని ఉద్యమంలో లేని వారిని కీర్తిస్తూ, అసలైన జాతీయ భావాలు కలిగిన త్యాగధనుల కించపరుస్తున్నారని అన్నారు. మనువాద అజెండాతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని మత విద్వేషాలు రెచ్చగొట్టి, తమ రాజకీయ



ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. మతతత్వ ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకునేందుకు యువత, విద్యార్థులు ఉద్యమించడమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అన్నారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ , పులి కంటి శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం



-అందజేసిన శ్రీ భవాని నవరాత్రి ఉత్సవ సమితి

**ఘట్కేసర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురుకుల్ కళాశాలలో శ్రీ భవాని నవరాత్రి ఉత్సవ సమితి నిర్వహించే శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవానికి మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు, ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఫిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ లను ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ ఆహ్వానం అందజేశారు.





# విద్యార్థులకు ఉచిత బస్ పాసులు పంపిణి

-చేసిన మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిగూడ, కొండాపూర్ లోని ప్రైమరీ స్కూల్ పాఠశాలలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఉచిత బస్ పాస్ లు అందించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ బోధనతోపాటు మౌలిక సదుపాయాలు ఎంతో అవసరం అన్నారు. ఉత్తమ సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ సిఐ సైదులు మాట్లాడుతూ విద్యార్థులందరూ పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు శౌకత్, రైతు సహకార



సంఘం డైరక్టర్ ధర్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి, ఆశ్రాఫ్ అలి, ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, శశిధరన్, మేకల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ కే కే స్కూల్ యాజమాన్యం వరద బాధితుల పిల్లల కోసం 5000 పాఠ్యపుస్తకాలు అందజేత...

-వరద బాధితులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి...

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :

బాలానగర్ లోని ఎన్ ఎస్ కే కే హై స్కూల్ యాజమాన్యం వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖకు 5000 పుస్తకాలు స్టేషనరీ సామాన్లు అందజేయడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ రెడ్ క్రాస్ (వై ఆర్ సి) కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో బాలానగర్ లోని ఎన్ ఎస్ కే కే హై స్కూల్ యాజమాన్యం ఇటీవల తెలంగాణ లోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఆంధ్రాలోని విజయవాడ లో సంభవించిన వరదలలో నష్టపోయిన వరద బాధిత పిల్లల కోసం 5000 పుస్తకాలు, స్టేషనరీని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖకు అందజేశారు. దీనిలో భాగంగా గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్ లోని మొత్తం స్కూల్, కళాశాలల నుండి వరద బాధితుల పిల్లల కోసం రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ పుస్తకాలు, స్టేషనరీ ని సేకరిస్తున్నారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సేవా భావం తో ఈ కార్యక్రమంలో భాగమైన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎన్ ఎస్ కే కే పాఠశాల యాజమాన్యం, పాఠశాల హెడ్ మాస్టర్ సునీధ, మరియు సెక్రటరీ బాబుకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ తో సేవా కార్యక్రమాలను చేయాలని హైదరాబాద్ జిల్లా శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది.

## స్వచ్ఛత పచ్చదన్ పరిసువ్రత మానవ వృద్ధి కర కో మూలాధారాలు



కల్హేర్ 28 సెప్టెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా లోని మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణచారి అధ్యాయ యమ్‌లోక్ స్వచ్చత సేవా శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం కి మండల పరిషత్ యెం పి డి ఓ రమేష్ బాబు ముఖ్య అతిథి గా మనపరేసరాలో పరిశ్రుభ్రత పచ్చదనం స్వచ్చత ఉంచేవిదం గా చూసే అవసరం మనది కవోన మన విదే గా భావిచాలి. జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ ప్రధాన ఉపాధ్యాయ శ్రీనివాసులు స్థానిక నాయకులు సయ్యద్ ఫహీం రఘు వీర్ తదితరు లో పాలకొనారు

# రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి





-పంటలపై వచ్చే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

-అధిక వర్షాలతో పంటలపై అధిక ప్రభావం

-తాండూర్ వ్యవసాయ శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి

-తాండూర్ ఏడిఏ రుద్రమూర్తి

తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :-

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను విధిగా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూర్ ఏడిఏ రుద్రమూర్తి , తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం రోజు మండలంలోని బెల్కటూరు, ఐనెల్లి, గౌతాపూర్ అనుబంధ గ్రామం గోపన్ పల్లి గ్రామాలలోన్ని పంటపొలాలను సందర్శించారు. అనంతరం అక్కడి రైతులతో మాట్లాడిన అధికారులు అధిక వర్షాలతో పంటలు పాడైపోవడమే కాకుండా అనుకొని తెగుళ్ల సోకాయని గుర్తించిన వ్యవసాయ అధికారులు వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. పంట దశను బట్టి నష్ట తీవ్రత ఉంటుందన్నారు . అంతేగాకుండ పంటల యందు చీడ పీడలు అధికమై నష్టం కలుగ జేస్తాయని పంట దిగుబడి తగ్గి నాణ్యత తగ్గడం వల్ల రైతుకు నికర ఆదాయం కూడ తగ్గుతుందన్నారు . జూన్ మాసంలో 64.6 మి.మి, జూలై మాసంలో 191.7 మి.మి వర్షపాతం నమోదయిందని చెప్పారు . మరో 4- 5 రోజుల వరకు భారీ వర్ష సూచనలు ఉన్నాయని . ఇప్పటికే చాలా వరకు పంటలు నీటి ముంపుకు గురయ్యాయని చెప్పారు . అందువల్ల సరైన యజమాన్యం చేయడం వల్ల పంటలను అధిక వర్షాలనుండి కాపాడుకోవచ్చన్నారు. వర్షాధార పంట అయిన కంది, పత్తి పంటలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలన్నారు అదేవిధంగా . 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను లీటరు నీటికి కలిపి ఆకులు, కాండం మొక్క మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో పైటోప్తోరా మాడు/ ఎండు తెగులుకు అత్యంత అనుకూలం. కావున తెగులు సోకినా పంట పై లీటరు నీటికి 2.5 గ్రా. మేటలాక్సిల్ 25 శాతం డబ్ల్యు. పి. మందును కలిపి పిచికారి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

# బహుజన బతుకమ్మ గోడ పత్రిక ఆవిష్కరణ

-దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో...

పరిగి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కేంద్రంలోని దామగుంలో 2900 ఎకరాల భూమిని నేవీ రాడర్ స్టేషన్ కొరకు అడవుల విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ, ఈ అడవిలో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో అడవి కి జరిగే పర్యావరణ నష్టాన్ని ఆపాలని వికారాబాద్ జిల్లా దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 వ తేదీన ఏర్పాటు చేయబోయే బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించారు. జేఏసీ చైర్మన్ దేవినోని గుడా వెంకటన్న, పుదూరు మాజీ ఎంపీపీ మల్లేశం, రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ మంచన్పల్లి సత్తయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి కోఆర్డినేటర్లు సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ, ఎరన్ పల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మంచన్పల్లి ఆనంద్, జంగయ్య,అరుణోదయ రాజు, దత్తు, సింగం, ఆనంద్, గట్టుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీకి నిర్దిష్ట తేదిని ప్రభుత్వం ప్రకటించాలి

-సకాలంలో మాఫీ చేయకపోతే వడ్డీని ప్రభుత్వమే భరించాలి.

-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ :

కొడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :



రూ.2 లక్షల పైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ప్రచారంలో దసరా లోపు రైతు భరోసాను అమలు చేస్తామని చెప్పిందని.. దానిని దసరా లోపే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న వ్యవసాయ రైతులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా గాలికొదిలేసిందన్నారు. గడువు దాటితే రాయితీ పోవడంతో పాటు అధిక వడ్డీలు రైతులు భరించాల్సి వస్తుందన్నారు. సకాలంలో రుణాలను చెల్లిస్తే రుణమాఫీ జరిగి రెన్యువల్ చేసుకునే వెసులుబాటు రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వము సకాలంలో రుణాలను చెల్లించకపోవడం, నిర్దిష్ట తేదీని ప్రకటించకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా రెన్యువల్ చేసుకునే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చిందని మండిపడ్డారు . నేటికైనా రెండు లక్షలు ఆపైన రుణం తీసుకున్న వ్యవసాయ రైతులకు రుణమాఫీ చేసే తేదీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి.. వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకున్న నిరుపేదల ఇండ్లు కూల్చి వేయడం సరికాదు

**–హైడ్రా చేస్తున్న అరాచకాలతో నిరుపేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు....**

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**



ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఉంటున్న నిరుపేదల ఇండ్లను కూల్చివేయడం రాత్రి సమయాలలో డ్రోన్లు పెట్టి వీడియోలు తీయడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే బుచ్చమ్మనే మహిళ ఉరి పెట్టుకొని చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసుల తో కలిసి సమస్యలను తెలుసుకొని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని అండగా నిలబడతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్ల కానుకగా ముగ్గురికి ఇంటి స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని, ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందని దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు పాలు అవుతారని మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు వాడకుండా తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో డ్రోన్లతో వీడియోలు తీసి రాత్రి సమయాలలో ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసిద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# షహీద్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**– బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తేలి అనంత్ రెడ్డి**

**– చేవెళ్లలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

షహీద్ భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర సమరయోధులు భరతమాత దాస్య సంకెలాల విముక్తికై ఉరికంబానెక్కి ప్రజలు స్వతంత్ర ఆకాంక్ష రగిలించిన చైతన్య దీపిక భగత్ సింగ్ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ...నూనుగు మీసాల వయసులోనే ఉరికంభం ఎక్కి 23 ఏళ్లకే దేశం కోసం తన ప్రాణం అర్పించిన భగత్ సింగ్ ఒక గొప్ప విప్లవ కారుడు అని, దేశం కోసం యువత దేశం భద్రత కోసం ముందు వరుసలో నిలవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులైన భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువత భగత్ సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి శేఖర్, మధుకర్ రెడ్డి, రాజు,మిట్టు తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

**–రోడ్డు విస్తరణ కోసం ఐడియల్ కంపెనీ అధికారులు సహకరించాలి....**

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**



ట్రాఫిక్ సమస్యలతో ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఐడియల్ కంపెనీ వాళ్ళు రోడ్డు విస్తరణ పనులను అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైతలాపూర్ నుండి హైటెక్ సిటీ వెళ్లే రహదారి రోడ్డు విస్తరణ కోసం మట్టంవారి సహాయంతో జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు విస్తరణ చేయాలని మట్టం వారి సహాయంతో 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు. అందులో భాగంగానే 100 ఫీట్ల రోడ్డును పనులు చేయడానికి గత ప్రభుత్వం 10 కోట్ల రూపాయల మంజూరు చేసింది. వెడల్పు చేయుటకై మఠం వారు జిహెచ్ఎంసి కి కావలసిన స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. కానీ ఐడియల్ కంపెనీ వారు రోడ్డు వెడల్పు చేయకుండా అడ్డుకుంటున్నారని సోమవారం వరకు ఐడియల్ అధికారులు రోడ్డు వెడల్పు పనులకు సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సభిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పరిధిలో ఎలాంటి బ్యానర్లు పోస్టర్లు అంటించరాదు

**–మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోడలపై వాల్ పోస్టర్లు అంటించరాదని ఈ మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి శుక్రవారం సాయంత్రం సర్క్యులర్ జారీ చేశారు. వాల్ పోస్టర్లతో పాటు వాల్ పెయింటింగ్స్ పై కూడా సీరియస్ గా వ్యవహరించాలని.ఈ క్రమంలోనే.. సినిమా థియేటర్ వాళ్లు కూడా ఎక్కడా గోడలకు పోస్టర్లు అతికించకుండా చూడాలని డిప్యూటీ కమిషనర్లకు ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. గోడలపై పోస్టర్లు అంటిస్తే జరిమానా విధించాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వు లను సీరియస్ గా అమలు చేయాలని అధికారులకు ఆమ్రపాలి సూచించారు. అయితే.. నిబంధనలు అతిక్రమిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా ఉత్తర్వుల్లో కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు.

# మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**–షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**



మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలకు ఆర్థిక పురోగతి సాధించే విధంగా తన వంతు సహకారం అందిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. చిలుకూరు మహిళా ప్రాంగణం వారి ఆధ్వర్యంలో షాద్ నగర్ మహిళలకు గత మూడు నెలలుగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఆలియా సుల్తానా బేగం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి వారికి సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టీజీ డబ్ల్యూ సి డి సి మేనేజర్ విజయశ్రీ, చిలుకూరు మేనేజర్ శైల కుమారి, ఆలియా సుల్తానా, న్యాయవాది సబియా సుల్తానా . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పురోగతి సాధించే విధంగా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలు వెతుక్కుంటూ ఇలాంటి గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకున్న తీరు మంచిదని అన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజల విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

-బడా బాబులకు హైడ్రా కొమ్ము కాస్తుంది...
-హైడ్రా బాధితులకు అండగా ఉంటాం...
-మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్...



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి యాదవబస్తీలో నివాసముంటున్న బుచ్చమ్మ అనే మహిళ తన పిల్లలకు ఇచ్చిన ఇళ్లను హైడ్రా కూల్చేస్తారన్న భయంతో శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుచ్చమ్మ నివాసానికి విచ్చేసి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ హైడ్రా అనవసరంగా ఒక ఆడబిడ్డ నిండు ప్రాణాన్ని తీసుకుందని, ప్రభుత్వం యొక్క పనితీరు పేద మధ్యతరగతి ప్రజల విషయంలో కక్షపూరితంగా, నిరంకుశంగా ఉందని అన్నారు. బడా బాబులకు కొమ్ము కాస్తున్నారని పక్షపాత ధోరణి వహిస్తుందని హైడ్రా పై మండి పడ్డారు. హైడ్రా బాధితులకు మేము అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈటెల రాజేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతను ఇచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి

-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**
నిరుపేదలకు ఆరోగ్య భద్రతను ఇచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, సంగీత్ నగర్ కు చెందిన షేక్ వలి మహమ్మద్, తండ్రి షేక్ గులాం మహమ్మద్ కి రోడ్డు ప్రమాదానికి గురి కావడం వలన నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నారు. వారి తండ్రి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని సంప్రదించగ వారిచే ముఖ్యమంత్రి సహాయానిదికి దరఖాస్తు చేయించగ ఎల్ వో సి ద్వారా మంజూరైన 70000 రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు షేక్ గులాం మహమ్మద్ కు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఓ సి పత్రాన్ని అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి, బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, మేకల రమేష్, నయీమ్ పాల్గొన్నారు.

## మాతా అమృతానందమయి దేవి, అమ్మవారి 71వ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
మాత అమృతానందమయి దేవి (అమ్మ) యొక్క 71వ పుట్టినరోజు వేడుక అమృతపురి ఆశ్రమంలో జరుపుకున్నారు,ఇటీవల వయనాడ్ లో జరిగిన ప్రమాదం నేపథ్యం లో ఈ వేడుక ఆర్భాటం లేకుండా తక్కువ స్థాయిలో జరుపుకోటం జరిగింది. ఉదయం 5:00 గంటలకు గణపతి హోమంతో ప్రారంభించి,తరువాత లలిత సహస్రనామ అర్చన, 7:30 గంటలకు ఆశ్రమం ప్రధాన ప్రార్థనా మందిరంలో స్వామి అమృతస్వరూపానంద పురి గారి సత్సంగం జరిగింది.ఎవరూ ఆత్మపరిశీలన చేసుకోవడానికి, నిజాయితీగా తమను తాము అంచనా వేసుకుని, తమ ప్రవర్తనను మార్చుకోవడానికి సిద్ధపడుటలేదు. దీనివల్ల, మనం మన చుట్టూ ఇతరులను ప్రేమతో చూడలేక పోతున్నాము, మరియు ప్రకృతిని రక్షించలేక పోతున్నాము. ఒక వైపు, మనం గ్లోబల్ వార్మింగ్,వాతావరణ మార్పులకు పరిష్కారాల కోసం చర్చలకు పెద్ద సమావేశాలను నిర్వహిస్తున్నాము.మరోవైపు, మనం అడవులను,పర్వతాలను,నదులను నాశనం చేయడం కొనసాగిస్తున్నాము.వాయు కాలుష్యం (గ్రీన్‌హౌస్-గ్యాస్) తగ్గించడం గురించి పెద్ద చర్చలు జరుపుతుంన్నాము, కానీ మరింత ఫ్యాక్టరీలను నిర్మించడంలో సంకోచించము.ఈ ఫ్యాక్టరీల నుండి వచ్చే పొగ,వ్యర్థాలు మన గాలి, నదులు,సముద్రాలను కలుషితం చేస్తాయి. సత్యం,న్యాయం గురించి ఉద్వేగభరితమైన ప్రసంగాలు చేసే వారు చాలా నేర్పుగా ఉంటారు.అయితే మనం తరచుగా ఇదే వ్యక్తులను కపట చర్యల్లో పాల్గొని ఉండడం చూస్తాము.మద్యం,పొగాకు వాడకం హానికరమని గట్టిగా హెచ్చరిస్తారు,అదే సమయంలో వాటి ఉత్పాదనను పెంచడానికి పనిచేస్తారు.జీడీపీ ముఖ్యమైనది అయినా,ప్రపంచం,ప్రకృతి, అలాగే సమాజం యొక్క శారీరిక,మానసిక ఆరోగ్యం మరింత ముఖ్యమైనది.కాబట్టి,ఈ పరిస్థితులకు కొంత సమతుల్యతను తేవడం అవసరం అని అమ్మ అన్నారు.

## లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి డ్రైనేజీ నాళాలు పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న నాల విస్తరణ పనులను,పలు రోడ్ల ను, డ్రైనేజి వ్యవస్థను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్,వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని,పనులు తుది దశలో ఉన్నాయి అని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని, త్వరలో నే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని,ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియజేశారు. అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ,బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు,అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ జి కేడి ప్రసాద్, డిఈ ఆనంద్, డిఈ దుర్గాప్రసాద్,ఏఈ భాస్కర్, ఏ ఈ సంతోష్ రెడ్డి, మరియు మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# తెల్లదొరల గుండెల్లో సింహ స్వప్నం సర్దార్ షాహిద్ భగత్ సింగ్

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

తెల్ల దొరల బానిస సంకెళ్ల నుండి భారతీయులను విముక్తి చేసేందుకు తెల్లదొరల గుండెల్లో సింహ స్వప్నమై భారతీయుల్లో నిదురించిన పౌరుషాన్ని రగిలించి తిరుగుబాటు చేసేలా ప్రేరేపించిన విప్లవ జ్యోతి యువకిశోరం సర్దార్ షాహిద్ భగత్ సింగ్ అని నేటి యువత ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. యువకిశోరం సర్దార్ షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అబ్దుల్లా పూర్ మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ టు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేసిన అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు యువకిశోరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధులు ప్రఖ్యాత ఉద్యమకారుడు ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచి విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన యువకిశోరం ఇప్పటి పాకిస్తాన్లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామంలో కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారన్నారు. భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్ సింగ్ జన్మించారన్నారు. యుక్త వయసులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన భగత్ సింగ్ అరాచక వాదం సామ్యవాదమునకు ఆకర్షితుడయ్యారు, హిందుస్థాన్ సౌమ్యవాద గణతంత్ర సంఘం ఏర్పాటు చేసి భారత బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టడంతో




ఆయనకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభించింది అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు యువకిశోరాన్ని ఉరి తీయడం జరిగిందన్నారు. తెల్ల దొరల దాస్య శృంఖాల నుండి భరతమాతకు విముక్తి కలిగించేందుకు రాజ్ గుర్, సుఖ్ దేవ్ తో పాటు ఉరికొయ్యను ముద్దాడిన యువకిశోరం భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లేని మధు, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, సంజీవ్, గణేష్, నాగరాజ్, వీరేష్, నరేష్, శంకర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హృద్రోగ సమస్యలతో అధికంగా మరణాలు





**– సీపీఆర్ పై శిక్షణ అవసరం**

**– అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

హృద్రోగ సమస్యలతో అధికంగా మరణాలు సంభవిస్తున్నాయని అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తెలిపారు. ప్రజలకు సీపీఆర్ పై శిక్షణ అవసరమన్నారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్ఏ), ఇంటర్నేషనల్ లైజన్ కమిటీ ఆన్ రెససిటేషన్ (ఐఎల్సీఓఆర్), అపోలో హాస్పిటల్స్ సహకారంతో మాదాపూర్లోని హెచ్ఐసీసీలో హృదయ సంబంధ వ్యాధుల నిర్వహణపై నిర్వహించిన సమ్మిట్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సంగీతారెడ్డి ప్రారంభించారు. గుండెపోటుతో మరణించే వారి సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పాఠశాల పిల్లలకు సీపీఆర్ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆకస్మిక గుండెపోటులు సైలెంట్ కిల్లర్స్‌గా మారాయన్నారు. ప్రతి సంవత్సరం మిలియన్ల మంది ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన,నివారణ చర్యలు అత్యవసరం అన్నారు. సీపీఆర్ సత్వరమే నిర్వహిస్తే మనుగడ అవకాశాలు రెట్టింపు లేదా మూడు రెట్లు పెరుగుతాయన్నారు. ఈ నైపుణ్యాలతో ఎక్కువ మందిని సన్నద్ధం చేయడం ద్వారా.. ఎప్పుడైనా,ఎక్కడైనా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందిస్తే ప్రాణాలను రక్షించగలరని తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు. భారతదేశంలో కూడా గుండె సమస్యలతో మరణిస్తున్న వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. అంబులెన్స్ వచ్చి హృద్రోగిని రక్షించే కన్నా ముందు కుటుంబ సభ్యులు, సాధారణ ప్రజలు శిక్షణ పొందినట్లయితే సీపీఆర్ జీవితాలను కాపాడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్, ఆర్గనైజింగ్ కమిటీ, రెసుసియేషన్, హెల్త్‌కేర్ క్వాలిటీ సమ్మిట్ 2024, అపోలో హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగం హెడ్ డాక్టర్ ఇమ్రాన్ సుభాన్ మాట్లాడుతూ..గుండెపోటు, స్ట్రోక్‌లను నిర్వహించడానికి వైద్యులు, నర్సులకు సరైన శిక్షణ ఇవ్వడం ఈ సమ్మిట్ లక్ష్యమన్నారు. రోగులకు సరైన సమయంలో సరైన వైద్యం అందేలా చూడాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, గుండెపోటుకు సంబంధించిన ప్రథమ చికిత్స లేదా ప్రాథమిక నిర్వహణను సమగ్రమైన సీపీఆర్ శిక్షణ సామాన్యులకు ఇవ్వడం కీలకమన్నారు. మా అంతిమ లక్ష్యం ప్రతి కుటుంబంలో కనీసం ఒక వ్యక్తి దీనిపై శిక్షణ పొందడం, కుటుంబం పూర్తిగా సురక్షితంగా ఉందని నిర్ధారించుకోవడం అవసరమన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఇండియా, నేపాల్,బంగ్లాదేశ్, శ్రీలంక కన్సల్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ సచిన్ మీనన్ మాట్లాడుతూ ఎవరైనా కార్డియాక్ అరెస్ట్‌తో బాధపడుతున్నప్పుడు భారతదేశంలో సీపీఆర్ సపోర్ట్ పొందే అవకాశాలు కేవలం రెండు శాతం మాత్రమేనన్నారు. భారతీయ జనాభాలో రెండు మాత్రమే దీనిపై శిక్షణ పొందారని చెప్పారు. సీపీఆర్ లేకపోవడం వల్ల ఎవరూ చనిపోకూడదనేది ఈ సమ్మిట్ థీమ్ అన్నారు. ఈ సందర్భంగా ఏహెచ్ఏ ఇంటర్నేషనల్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ క్రిస్ డి ఎస్పోసిటో మాట్లాడుతూ ఈ సమ్మిట్ ద్వారా అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 100వ సంవత్సరం, అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌తో మా అనుబంధం 25 సంవత్సరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రపంచంలో హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్‌ను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామన్నారు. భారతదేశంలో లక్ష మంది ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆ సంఖ్యను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# కార్పొరేటర్ రాగులను కలిసిన పూలు పండ్ల చిరు వ్యాపారాల బాధితులు



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

వనస్థలిపురం డివిజన్ రైతు బజార్ వద్ద పూలు పండ్ల చిరు వ్యాపారాలు చేసుకుంటున్నా వారిని ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయంటూ ఇటీవల జిహెచ్ఎంసి అధికారులు పూలు పండ్ల బండ్లను తొలగించడం జరిగింది. ఈ క్రమంలో బాధితులు వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలుసుకొని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గత 30 సంవత్సరాలుగా పూలు పండ్ల వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఈ వ్యాపారాలతోనే వచ్చిన ఆదాయంతో తమ పిల్లలను చదివించుకుంటున్నామని, ఈ క్రమంలో హఠాత్తుగా తమ వ్యాపార బండ్లను తొలగించడంతో తమకు జీవనోపాధి కరువైందంటూ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముందు గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్య నాకు పూర్తిగా అర్థమయిందని,సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

# కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**–సీనియర్ సివిల్ జడ్జి కె. సూరికృష్ణ**

**జహీరాబాద్, సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు స్థానిక జహీరాబాద్ కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి కె. సూరికృష్ణ మరియు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అనూష కోర్టు సిబ్బందితో సంయుక్తంగా నిర్వహించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ కోర్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. కోర్టు పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా చూడాలని, నీరు నిలబడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ గారు, కోర్టు సిబ్బంది, న్యాయ వాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు

-నిర్వహిస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



(ప్రజా జ్యోతి సెప్టెంబర్28/ తలకొండపల్లి)

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కోరింతకుంట తండలి గ్రామంలో శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 155 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ మూడవత్ రవి నాయక్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్, మాజీ ఎంపిటిసి అంజి, కేస్లీ తాండ బీఆర్ఎస్ పార్టీ శంకర్, గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, శక్రు నాయక్, రవీందర్,మల్లేష్, హరిలాల్, ప్రకాష్,నరేష్, భీమ,శంకర్,నరసింహ, బాల్య,రమేష్,శ్రీకాంత్, బీర్ సింగ్,శక్రు నాయక్, బిక్య నాయక్,రాజేష్, శ్రీను,సురేందర్,నరేష్, మల్లేష్,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్



(ప్రజా జ్యోతి సెప్టెంబర్28/ తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధి చీపునుంతల గ్రామానికి చెందిన వస్పుల రామయ్య గత వారంరోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయం చెన్నకేశవులు కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుల ద్వారా తెలుసుకున్న డోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 మాజీ మండల అధ్యక్షులు లిగుజ్జుల మహేష్ 3000 మొత్తం 6000 రూపాయలు వారి దహన సౌస్కారాలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చినుకుట్ల జంగయ్య గోస్కె జంగయ్య మిడత కృష్ణయ్య గుమ్మడి పెంటయ్య రామకిష్టయ్య అవంచ వెంకటయ్య, ఈర్లపల్లి జంగయ్య కొట్ర రామస్వామి గుమ్మడి చెన్నకేశవులు వొకూరి రాములు వొకూరి సాయినాథ్ తదితరులు పాల్గొని వారి పార్తివ దేహానికి నివాళులు అర్పిపించారు.

# స్వాతంత్రం మన జన్మ హక్కు అనే నినాదాన్ని ప్రజలందరి లోపలికి చొచ్చుకు వెళ్లేలా చేసిన వ్యక్తి భగత్ సింగ్

-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆయుష్...

కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :




భరతమాత ముద్దుబిడ్డ, భారతదేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయస్సు, నూనూల మీసాలతో ఉరికంబాన్ని సైతం ప్రేమగా ముద్దాడి వీరమరణం పొందిన షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కెపిహెచ్బి నగర శాఖ అద్వర్యం లో ప్రగతి కలశాల వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆయుష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది యోధులు వారి ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసారన్నారు. నూనుగు పోగుల మీసాలు అత్యంత పిన్నవయసులోనే నా దేశానికి స్వతంత్రం కావాలంటూ ఢిల్లీ వీధుల గుండా స్వతంత్రం కోసం పోరాడాలంటూ కరపత్రాలను పంచుతు ప్రజలని చైతన్యపరిచిన విషయాన్ని నేటి యువతరం గుర్తు పెట్టుకోవాలన్నారు. జలియన్ వాలాబాగ్ ఉదంతాన్ని తాను ఎప్పుడూ మరువద్దంటూ బ్రిటిష్ మొక్కల దాహుతికి వీరమరణం పొందిన ఉద్యమకారులను హతమార్చిన నెత్తుటితో తడిచిన మట్టిని ఒక బీకర్లో పట్టుకొని రోజు పూజించే దేవుని గదిలో ఉంచి ప్రతిరోజు ఆ ఉద్యమకారుల వీరమరణం ని స్మరించుకుంటూ ప్రేరణ పొందిన వ్యక్తి షహీద్ భగత్ సింగ్ అన్నారు. స్వాతంత్రం నా జన్మ హక్కు అనే నినాదాన్ని ప్రజలందరి లోపలికి చొచ్చుకు వెళ్లేలా కృషి చేసిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణంలో కరపత్రాలను విసిరివేతతో పాటు దమ్ము ధైర్యంతో బ్రిటిష్ మూకలపై బాంబు విసిరిన వ్యక్తి భగత్ సింగ్ అని, బాంబు దాడి అనంతరం ఉరిశిక్షణను సైతం నవ్వుతూ స్వీకరించి ఉరికొయ్యాను ముద్దాడుతూ నేను నా భరతమాత ఒడిలో ఈ మట్టిలో కలిసిపోతున్నందుకు ఎంతో గర్వంగా ఉందంటూ భగత్ సింగ్ చెప్పిన మాటలను వారు గుర్తు చేశారు. ప్రతి ఇంటిలో ఒక భగత్ సింగ్ ఉండాలని, ప్రతి ఇంటిలో ఒక వివేకానంద ఉండాలని, ప్రతి ఒక్కరూ చత్రపతి శివాజీ లాగా ధర్మం కోసం యుద్ధం చేసే వ్యక్తులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, ఏబీవీపీ కార్యకర్త ఆకాష్, వేణు, విష్ణు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని సందేశాత్మక షార్ట్‌ఫిల్మ్‌లు రావాలి

-దిక్చూచి ప్రివ్యూలో చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్

హైదరాబాద్




సమాజాన్ని చైతన్యపరిచేవి, మంచి సందేశాన్ని ఇచ్చే షార్ట్ ఫిల్మ్‌లు నిరంతరం వస్తూ ఉండాలని చంచల్‌గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో దిక్చూచి అనే షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, డా. స్రవంతి, డా. ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్యను ఇతివృత్తంగా తీసుకొని చిన్న చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం ప్రివ్యూలో చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ మాట్లాడుతూ తప్పు చేసిన వారికి సత్వర శిక్షలు అమలు కావాలని, బాలికలు, మహిళలపై జరిగే వేధింపులు, అఘాయిత్యాలపై చేసే వారికి భయం ఉంటుందన్నారు. ప్రతి మనిషిలో ఒక మార్పు కోసం ఈ చిత్రం దోహదపడుతుందన్నారు. ఈ చిత్రాన్ని రమేశ్ బాబు కొమటి నిర్వహించగా, శివనాగరాజు దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, డాక్టర్ స్రవంతి, డా. ఇందిరా ప్రియదర్శిని, సినిమా డైరెక్టర్ శివనాగరాజు, నిర్మాత రమేష్‌బాబు కొమటి, నటి హేమ, యాక్ సభ్యులు కొన్నె దేవేందర్, గంగాధర్, సినిమా బృందం ఆర్యన్ వర్మ, దినేష్619, క్రేజీ బాయ్స్ సాయి కిరణ్, డా. స్నిగ్ధ, ఎడిటర్ కేతన్ కుమార్ గౌడ్, కెమరామెన్ నవీన్ కుమార్ పొన్నాల, కలరిస్ట్ రామోజు మణికంఠ చారీ, మ్యూజిక్ హర్ష భరద్వాజ్, అసిస్టెంట్స్ గా జాఫరీ వలి, కృష్ణవంశీ సాంకేతికంగా పని చేసారు.

# అల్లినగర్ లో స్వచ్ఛభారత్

పటాన్ చెరు/సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి)




స్వచ్ఛభారత్ సందర్భంగా బాచుపల్లి మమత అకాడమీ మెడికల్ సైన్స్ మెడికల్ కాలేజ్ రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులు గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అల్లినగర్ తెలంగాణ కాలనీ లో స్వచ్ఛభారత్ ప్రోగ్రాంను నిర్వహించారు మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ ఎండి డాక్టర్ పువ్వాడ నయన్ రాజు గారి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొని అలీ నగర్ తెలంగాణ కాలనీ లో పరిసర ప్రాంతాలన్నీ స్వచ్ఛభారత్ ద్వారా శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సి పి ఆర్ శిక్షణ శిబిరం తాడిపోయిన రామస్వామి





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కునందు వాకర్స్ మరియు కాలనీ వాసులకు సి పి ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్,నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ దీపక్ ఎమర్జెన్సీ ర్వీసెస్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ... మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము గుండె. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు,లింగభేదంతో సంబంధం లేకుండా చాలామందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం. గుండెలోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికల) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్ కు ఫోన్ చేయాలి. తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి. అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి. ఎప్పుడైతే హార్ట్ ఎటాక్ ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు సి పి ఆర్ ప్రక్రియ చేయాలి. సి పి ఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి, కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు. సిపిఆర్ నిర్వహించేటప్పుడు కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి. నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు. ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందేవరకు చేయవచ్చు. ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు. కావున దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం అని తెలిపారు. గుండెపోటు లక్షణాలు, గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక,అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము, వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది. ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమచేయి, ఎడమ దవడ మరియు కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది. గుండె సంబంధిత సమస్యలు ఉంటే,గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంది అని తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యము. ఆరోగ్యకరమైన ఆహారము,శరీరానికి అనువైన వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండటం అనే అలవాట్లు గుండె ఆరోగ్యానికి రాచబాట వేస్తాయి. కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు, దంత వ్యాధులు, మధుమేహం కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానము, మద్యపానము,మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి. నిత్య వ్యాయామం,నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి. ప్రతిరోజు తాజా ఆకుకూరలు,కూరగాయలు,గుడ్లు,చేపలు, సీజనల్ ఫ్రూట్స్, నట్స్,డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు,క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరుగంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం,ఎస్. ఆనంద్, మోహన్ రావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రామారావు , కృష్ణమూర్తి ,ఇమామ్ హస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబేజ్ ఆశ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ జగత్ గిరినగర్ పాఠశాలలో మూత్రశాలలు

**-ప్రతి ఒక్క విద్యార్థి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...**
**-సైబెజ్ కంపెనీ డెలివరి మెనెజర్ హనుమరెడ్డి...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సైబెజ్ కంపెనీ డెలివరి మెనెజర్ హనుమరెడ్డి అన్నారు. గచ్చిబౌలి లోని సైబేజ్ సాఫ్ట్ వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా జగద్గిరిగుట్ట లోని జిల్లా పరిషత్ హై స్కూల్, జగత్ గిరినగర్ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని 10 నూతన మూత్ర శాలలను, పాత టాయిలెట్ ని పునరుద్దించి ఒక షెడ్ నిర్మాణం చేసారు. అలాగే మొదటి అంతస్తులో ప్రహరీ గోడ సరిగా లేనందున పిల్లలు కింద పడే అవకాశం ఉన్నందున సేఫ్టీ గ్రిల్స్ ని కట్టించారు. ఈ సందర్భంగా సైబెజ్ కంపెనీ డెలివరి మెనెజర్-హనుమరెడ్డి మాట్లాడుతూ స్కూల్ లో పిల్లలు కట్టించిన టాయిలెట్స్ ని సద్వినియోగం చేసుకోవాలి అని, వ్యాధుల బారిన పడకుండా ఉండాలి అంటే టాయిలెట్ చేసిన వెంటనే చేతులని పరిశుభ్రంగా కడుక్కోవాలి అని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు అని, ప్రతిరోజు పాఠశాలకి వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలని వింటూఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం సురేష్



అనపురపు సీనియర్ ఎక్జిక్యూటివ్-సి. యస్. అర్ మాట్లాడుతు స్కూల్ కి కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం లో సైబేజ్ కంపనీ ఎల్లపుడూ ముందు ఉంటది అని, ఇదివరకు తరగతి గదులలో వివిధ చిత్రాలతో పెయింటింగ్స్ వెయించాం అని, 300 స్కూల్ బ్యాగ్స్ కూడా పంపిణీ చేశాం అని అన్నారు. పిల్లలు క్రింద కూర్చోని ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని వారికి 80 బేంచెస్ నీ అందించడం జరిగింది అని అన్నారు. భవిష్యత్ లో ఇంకా చాలా కార్యక్రమాలు కూడా స్కూల్ లో చేపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర బోస్, సుధాకర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# స్వతంత్ర వీర యోధుడు భగత్ సింగ్ జయంతి



**కల్హేర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏ ఏఐఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ తన అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి తన ప్రాణాలు అర్పించిన గొప్ప పోరాట యోధుడు అన్నారు. అలాగే మండల కేంద్రం కల్హేర్ లో ఈరోజు జయంతి వేడుకలను ఘనంగా మైనార్టీ సోదరులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ లతీఫ్ రఘురాం జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు అలాగే ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఇసాక్, రాజు, రమేష్, చంద్రశేఖర్, ఆకాశ్, సంతోష్, కుమార్, రవి పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 570 కేసులు పరిష్కారం



**కల్హేర్ 28 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**

నారాయణఖేడ్ పట్టణంలోని జూనియర్ సివిల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ప్రథమ శ్రేణి కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు భారీ స్పందన లభించింది. స్థానిక మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్ న్యాయమూర్తి మంథని శ్రీధర్ అద్వర్యంలో 570 కేసులు పరిష్కారం అయ్యాయని కోర్టు చెందినా అధికారులు తెలిపారు. వివిధ కేసులకు సంబంధించిన కక్షిదారులు, రాజీ కోసం న్యాయవాదులు, పోలీసులు చేసిన కృషి ఫలించింది. తెలిపినారు కృషి జయించిన న్యాయవాదులు మారుతీ రెడ్డి ఎల్ కే జీవన్ నర్సింహారావు ప్రముఖ్ న్యాయ బాధలో అధికార్ లో పని అనాధికార్ లో సిబ్బంది కృషి ఫలితం

# బిఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో చేరిన మెర్క్యురీ ఈవీ టెక్

**ఖైరతాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) :**

విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో ఈవీ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ బిఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో చేర్చబడిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో భాగంగా మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ దాని వృద్ధి పథాన్ని మరింత మెరుగుపరుస్తుందని, ఈ గుర్తింపు ఎలక్ట్రిక్ వాహన సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, దాని వాటాదారులకు విలువను అందించడానికి కంపెనీ అంకితభావాన్ని చెబుతుందని పేర్కొన్నారు. మొత్తం నిధి రూ. 480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్, ఎలక్ట్రిక్ కార్ డెవలప్‌మెంట్, క్యాపిటల్ ఎక్స్‌పాన్షన్ మొదలైనవాటికి ఉపయోగించబడతాయని, ఈ నిధుల సేకరణ ఉత్పత్తి ఉత్పత్తిని పెంచుతుందని,అలాగే కంపెనీ నుండి వాహన విక్రయ సంఖ్యను చూడటం ఆసక్తికరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వం ఇటీవలి జిఆర్ లో, మెర్క్యురీ ఎల్5 (6o1) కేటగిరీ వాహనం రాష్ట్రంలో నడపడానికి అనుమతిని ఇచ్చిందని, ఇది రాబోయే కాలంలో కంపెనీకి కొత్త మార్కెట్ అవకాశాలను తెరిచిందని పేర్కొన్నారు.

# ఆసియా ఐకాన్ గా మన తెలుగు అమ్మాయి

**– డాక్టర్ కలశ నాయుడుకు ఆసియా ఐకాన్ 2024అవార్డు**



**సోమాజిగూడ,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) :**

ఆసియా ఖండంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డుగా భావించే ఆసియా ఐకాన్ 2024అవార్డును మన తెలుగు అమ్మాయి కైవసం చేసుకుంది. సోషల్ సర్వీస్ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ చెందిన 11ఏళ్ల చిన్నారి డాక్టర్ కలశనాయుడు ఆసియా ఐకాన్ అవార్డు 2024ను అందుకున్నారు. కలశ ఫౌండేషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో కలశనాయుడు చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలకు గాను ఈ అవార్డు లభించింది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఈనెల 26, 27 తేదీల్లో జరిగిన ఆసియా ఐకాన్ అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో కలశనాయుడు ఈ అవార్డు అందుకున్నారు. కొలంబో గవర్నర్ సెంథిల్ చేతుల మీదగా కలశనాయుడు ఈ అవార్డు స్వీకరించారు. సోషల్ సర్వీస్ కేటగిరీలో ఆసియా ఐకాన్ అవార్డు 2024 కోసం ఎంతో మంది పోటీ పడినా అవార్డు మాత్రం 11 ఏళ్ల చిన్నారి డాక్టర్ కలశనాయుడునే వరించింది. అంతేకాదు, ఈ అవార్డు ద్వారా చిన్నారి కలశ రెండు రికార్డులను నెలకొల్పింది. ఒకటి అతి చిన్న వయస్సులో సోషల్ సర్వీస్ కేటగిరిలో అవార్డు సాధించడం, రెండోది ఆసియా ఐకాన్ అవార్డు దక్కించుకున్న మొట్టమొదటి ఇండియన్ అందులోనూ తెలుగమ్మాయి కావడం విశేషం.

# రైతు రుణాలు కూడా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చు






**– చేవెళ్ల కోర్టు ఆవరణలో ప్రెస్ మీట్ లో వెల్లడించిన సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య.**

**– లోక్ అదాలత్ లో మొత్తం 1182 కేసుల పరిష్కారం**

**– మొత్తం జరిమానాలు 22,21,351 రూపాయలు**

**చేవెళ్ల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

మండల్ లీగల్ సర్వీస్ కమిషన్ సైబరాబాద్, చేవెళ్ళ కోర్టు కాంప్లెక్స్ రంగారెడ్డి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ శనివారం ముగిసింది. ఇందులో భాగంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య జూనియర్ సివిల్ జడ్జి పిబి.కిరణ్ కుమార్, లోక్ అదాలత్ స్పెషల్ ఆఫీసర్ జె.సాంబశివుడు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు బ్యాంకులో తీసుకున్న రుణం తీర్చకపోవడానికి కుటుంబ ఆర్థిక స్థితిగతులు ప్రధాన కారణమన్నారు. బ్యాంకు నిబంధనలపట్ల రైతుకు సరైన అవగాహన లేకపోవడంతో ఋణం సకాలంలో చెల్లించకపోవడం మరో కారణమన్నారు. రైతు ఆర్థిక స్తోమతకు మించి బ్యాంకు రుణం పెరిగినట్లయితే సంబంధిత బ్యాంకు అధికారులని కలిసి జాతీయ లోక్ అదాలత్ లో దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. రామన్నగూడ గ్రామానికి చెందిన రైతు ఉప్పరి రంగారెడ్డికి బ్యాంకులో రుణం 11లక్షలు ఉండగా రుణం కట్టలేని పరిస్థితిలో ఉన్నామని లోక్ అదాలత్ లో దరఖాస్తు చేసుకోగా 11లక్షల ఋణం 3లక్షల 39వేలకు కుదించామన్నారు. రుణం చెల్లించలేని రైతులు లోక్ అదాలత్ ను సంప్రదించాలని సూచించారు. సెప్టెంబర్ 23న ప్రారంభమైన జాతీయ లోక్ అదాలత్ 28సెప్టెంబర్ వరకు జరిగింది. ఈ లోక్ అదాలత్ లో



517 పిట్టి కేసులపరిస్కారంకు గాను 5వేల 170రూపాయలు, తాగి నడిపిన 461కేసులకు ఫైన్ 12లక్షల 39వేలు, సీసీ కంప్రమైస్ కేసులు 111, సీసీ అడ్మిన్ కేసులు 85 పరిష్కరం కాగా 4 లక్షల 23వేల250 రూపాయల ఫైన్ విదించారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం 1182 కేసులు పరిష్కారం కాగా అందుకు విధించిన మొత్తం జరిమానాలు 22 లక్షల 21 వేల 351రూపాయలు చెల్లించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘించి వివిధ కారణాల వల్ల లోక్ అదాలతో జరిమానాలు చెల్లించిన వారు తిరిగి పదే పదే అదే తప్పులు చేసినట్లయితే "భారత న్యాయ సంహిత" ప్రకారం నేరానికి సంబంధించిన సెక్షన్ల కింద శిక్ష విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జి బి.అరవింద్ కుమార్, చేవెళ్ల ఏసిపి కిషన్, చేవెళ్ళ ట్రాఫిక్ సిఐ వెంకటేశం, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ ఎఎస్ ఐ చందర్, చేవెళ్ళ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి, డి.గౌతమ్ రెడ్డి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ బి.సత్యానందం, లీగల్ అడ్వైసర్ కౌన్సిల్ కుమార్, లీగల్ అడ్వైసర్ మెంబర్ బి.మహేష్ గౌడ్, అడ్వకేట్ బి.రామకృష్ణ పాల్గొన్నారు.

# అక్రమంగా మెఫెన్‌టర్‌మైన్ డ్రగ్స్ కొనుగోలు చేసిన ఒక వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి)**

:నగరంలోని మెహిదీపట్నం జోన్ పరిధిలో అక్రమంగా మెఫెన్టర్మైన్ మందును కొనుగోలు చేసిన వ్యక్తిని స్పెషల్ జోన్ క్రైమ్ టీమ్ అరెస్ట్ చేసింది. ఈ మేరకు సిసిఎస్ డిసిపి తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్ నగర్ కు చెందిన సయ్యద్ అఫ్ఫాన్ (22) ఎసి టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మెహిదీపట్నం జోన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఇతని వద్ద నుంచి అత్యంత ప్రమాదకరమైన మెఫెన్‌టర్‌మైన్ డ్రగ్స్ ఇంజెక్షన్ 150 వైల్స్ స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ డ్రగ్స్ వినియోగించడంతో రక్తపోటు (అధిక రక్తపోటు), ఆందోళన వంటి దుష్ప్రభావాలకు గురవుతారని, సాధారణంగా జిమ్ చేసేవారు శారీరక వ్యాయామాలు చేసే వ్యక్తులు కండరాల తక్షణ పెరుగుదల కోసం ఈ



మందును తీసుకుంటారని, కొన్నిసార్లు తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని, ఈ మత్తుపదార్థాన్ని తీసుకోవడం ద్వారా, మత్తులో ప్రజలు నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. సరైన వైద్య ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు తీసుకోవడం మంచిది కాదని తెలిపారు. ఈ కేసును ఛేదించిన స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ ఇన్ స్పెక్టర్ డి బిక్షపతి క్రైమ్ టీమ్ సిబ్బందిని డిసిపి అభినందించారు.

# తుపాకీతో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి):**



తుపాకీతో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దూసరి బాలకృష్ణ (28) సుమారు తెల్లవారుజామున 4:00 లకు బాత్ రూం లో తన తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుడు ఇంతకుముందే పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఆర్థిక ఇబ్బందులేనని కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అత్యుత్తమ డిస్కౌంట్లను ఆవిష్కరించిన థామ్సన్

- స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషిన్, స్పీకర్ల పై ప్రత్యేక ఆఫర్లు
- ఫుల్ ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్ విడుదల
- 27 నుంచి ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ ఆఫర్లు
- థామ్సన్ టీవీలపై నమ్మశక్యం కానీ ధరలు




ఖైరతాబాద్,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ థామ్సన్ ఈ నెల27 నుండి ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్ సందర్భంగా స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషిన్‌లు, స్పీకర్‌లపై సంవత్సరంలో అతిపెద్ద డీల్‌లను ప్రకటించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం అత్యుత్తమ అవకాశం కోసం సన్నద్ధమవుతున్న వేళ ఫ్లిప్ కార్ట్‌తో భాగస్వామ్యం పొందడం సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ సహకారం మా వినియోగదారుల పండుగ వేడుకలను నిజంగా పెంచే వినూత్న ఉత్పత్తులను, అత్యుత్తమ ఆఫర్‌లను అందించడానికి మాకు తోడ్పడుతుందని, ఈ పండుగ సీజన్‌లో 2 లక్షల యూనిట్లకు పైగా విక్రయించడమే మా లక్ష్యమని, మా ప్రత్యేకమైన డీల్‌లు మా వినియోగదారులను ఆకట్టుకుంటాయని, వారి పండుగ స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆశిస్తున్నామని తెలిపారు. తమ థామ్సన్ ఆండ్రాయిడ్ టివిలలో ప్రత్యేకంగా సోనీ లివ్ , జీ 5 ,27 ఇతర ఒరిజినల్ యాప్‌లకు 3-నెలల ఓటిటి ప్లే సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా అందుకుంటారని పేర్కొన్నారు. అతి తక్కువగా రూ. 5,999/ ప్రారంభమయ్యే థామ్సన్ , ప్రతి విభాగంలో అత్యంత సరసమైన ఉత్పత్తులను అందిస్తూ కొన్ని అసమానమైన ఆఫర్‌లను అందించడానికి సిద్ధంగా ఉందని, థామ్సన్ టాప్ లోడ్ ఫుల్లీ ఆటోమేటిక్ వాషింగ్ మెషిన్ మోడల్‌ను ఆకర్షణీయమైన మెరూన్ కలర్‌తో అత్యంత సరసమైన ధర రూ. 12,999కి విడుదల చేసిందని పేర్కొన్నారు. వచ్చే ఆరు నెలల్లో 20కి పైగా మోడళ్లను విడుదల చేసేందుకు థామ్సన్ సన్నాహాలు చేస్తోందని, రెండు కొత్త సౌండ్ బార్‌లు బిబిడి కోసం వరుసగా రూ. 1499 ,రూ. 3599 ప్రత్యేక ధరలో లభిస్తాయని పేర్కొన్నారు. బ్యాంక్ ఆఫర్లలో హెచ్ డి ఎఫ్ సి డెబిట్ , క్రెడిట్ కార్డ్‌లతో తక్షణ తగ్గింపు, అలాగే యుపిఐ చెల్లింపులపై రూ. 50 వరకు తగ్గింపు పొందవచ్చని, ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించి కస్టమర్‌లు అదనపు డిస్కౌంట్‌లను కూడా పొందవచ్చని పేర్కొన్నారు.

# జిల్లా స్థాయిలో ఎంపికైన గున్గల్ గ్రామపంచాయతీ

- రికార్డులను పరిశీలించిన పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్
- ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా ఎంపిక
- ఎంపీడీవో ఆధ్వర్యంలో కమిషనర్ కు పూలమొక్క అందజేత




యాచారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా గున్గల్ గ్రామ పంచాయతీ ఉత్తమ ఉమెన్ ఫ్రెండ్లీ పంచయతీగా ఎంపికైనట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు. పేదరికం, జీవనోపాధి, ఆరోగ్యం, ఉమెన్ ఫ్రెండ్లీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పచ్చదనం ఇలా పలు అంశాల్లో 9వ ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీకిగాను జిల్లా స్థాయిలో గున్గల్ గ్రామపంచాయతీ ఎంపికైనట్లుగా పేర్కొన్నారు. ఇందుకు గాను పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ శనివారం గున్గల్ గ్రామపంచాయతీని సందర్శించి ఇందుకు సంబంధించిన పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ఉమెన్ ఫ్రెండ్లీ ఉత్తమ పంచాయతీకి గాను పంచాయతీలో రికార్డుల నిర్వహణ సజావుగా ఉన్నట్లుగా గుర్తించారని ఎంపీడీవో స్పష్టం చేశారు. అంతకన్నా ముందు ఎంపీడీవో ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ కు పూల మొక్కను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, జిపి స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఇతర స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3న జెటిఎల్ ఇండ్రస్టీస్ బోర్డు సమావేశం

- స్టాక్ స్ప్లిట్, బోనస్ ఇష్యూలపై చర్చించనున్న బోర్డు

సోమాజిగూడ,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి) : స్టీల్ ట్యూబ్‌ల తయారీలో అత్యంత వేగంగా ఎదుగుతున్న జెటిఎల్ ఇండ్రస్టీస్ లిమిటెడ్ కంపెనీ వచ్చే నెల అక్టోబర్ 3 నుండి కంపెనీ ఈక్విటీ షేర్ల స్ప్లిట్,సబ్ డివిజన్, కంపెనీ ఈక్విటీ షేర్‌హోల్డర్లకు బోనస్ షేర్ల జారీ ప్రతిపాదనపై బోర్డు సమావేశం జరుగనున్నట్లు యాజమాన్యం ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మహారాష్ట్రలోని మంగావన్‌లో గాల్వనైజ్ ఐరన్ (జిఐ) ప్లాంట్ విస్తరణను విజయవంతంగా పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించిందని, ఈ సరికొత్త సౌకర్యం ప్రతి త్రైమాసికం 5,000 ఎంటి సామర్థ్యాన్ని పెంచుతుందని, దీని ద్వారా కంపెనీ విలువను జోడించిన ఉత్పత్తి (విఎపి) వాటాను పెంచాలనే వ్యూహాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. జెటిఎల్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ..మహారాష్ట్రలోని మంగావన్‌లో మా గాల్వనైజ్డ్ ఐరన్ ప్లాంట్ విజయవంతంగా




ప్రారంభించడం మా వృద్ధి ప్రయాణంలో మరో కీలక ఘట్టం అన్నారు. ఈ విస్తరణ ప్రతి త్రైమాసికం 5,000 ఎంటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుందని, దీనివల్ల మా మార్కెట్ ప్రాధాన్యతను పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

# అందుబాటులో తుది ఓటరు జాబితా ప్రదర్శన

- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తుది జాబితాలు



యాచారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శనకు ఉంచిన ఓటర్ల జాబితాల్లో అవసరమైన సవరణలకై నాయకుల, ప్రజల నుంచి స్వీకరించిన అభ్యర్థనలకు అనుగుణంగా వాటిని సవరించి ఓటరు తుది జాబితాను అందుబాటులో ఉంచుతున్నామని ఎంపీడీవో నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయితీలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటరు తుది జాబితాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి 21 వరకు ఓటరు జాబితాలను అందుబాటులో ఉంచామని మార్పుల చేర్పుల కోసం వచ్చిన అభ్యర్థనల స్వీకరణతో పాటు ఈనెల 19న అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి వచ్చిన అభ్యర్థనలు పరిశీలించి తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ ఇతరులు ఉన్నారు.

# నాటుకోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థిక ఎదగాలి

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) కేశంపేట గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న మహిళలు ఆర్థికఎదగలనేటి ప్రతి ఒక్కరూ వ్యవసాయంతో పాటు నాటు కోళ్ల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(డిఆర్డిఏ) రూపొందించిన మహిళా శక్తి కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగెం గ్రామంలో నాటు కోళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు వ్యవసాయంతో పాటు నాటు కోళ్ల పెంపకం ప్రారంభిస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని అన్నారు. గ్రామాలలో చాలామంది రైతులు పాడి పరిశ్రమలను కొనసాగిస్తున్నారని దానితోపాటే కోళ్ల పెంపకాన్ని ప్రారంభిస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు.రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నారని అన్నారు. గ్రామాల్లో కూలీలు చేసుకుని మహిళలు



మరోవైపు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల్లో భాగంగా నాటు కోళ్ల పెంపకం ఎంతో లాభం సాటిగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉండాలని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గుడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, కరుణాకర్ రెడ్డి, రమేష్, భాస్కర్ గౌడ్, ప్రకాష్ గౌడ్,రావుల పెంటయ్య, పర్వతాలు, రాములు వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ 28 ( ప్రజా జ్యోతి ప్రతినిది)**

ఉప్పల్ నియోజకవర్గ చిల్కానగర్ డివిజన్ రామ్ నగర్ కాలనీ సంబంధించిన ఎన్ యాదగిరి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని చిల్కానగర్ కాంగ్రెస్ నాయకులు తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?2,50,000/- రూపాయలు మంజూరు చేయించి, ఈరోజు యెల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,మంచాల రఘు ,శ్రీరాములు ,ముదిగొండ పాండు ,కిరణ్ పాల్గొన్నారు .

# ఏ ఎం కెఫీ అండ్ కేక్స్ బేకరీ ని ప్రారంభించిన

**- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల**



**ఉప్పల్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

చిల్కానగర్ డివిజన్లోని బొడ్రాయి పక్కన ఏ ఏం కెఫే అండ్ కేక్స్ బేకరీ ని ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ కాజా భాయ్ లాంటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి దిశగా ప్రయత్నం చేస్తున్నందుకు వారిని అభినందిస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎం బేకరీలో నాణ్యతతో కూడిన పదార్థాలను తయారు చేయాలని దినదినం వారి వ్యాపారం మంచిగా సాగాలని ఆ భగవంతుని ఆశీస్సులు వారిపై ఉండాలని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ, బాణాల నారాయణరెడ్డి, జగన్ మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, రామానుజన్,యాదగిరి, పోచయ్య, మహమూద్ , అనీఫ్ ,గౌస్, మహమ్మద్, బాలేందర్ , నర్సింగ్ నేత కుమార్, శ్యామ్ ,జిల్లాల ప్రవీణ్,లు పాల్గొన్నారు

# నల్సార్ యూనివర్సిటి లో రాష్ట్ర స్థాయి రెవిన్యూ సదస్సు





**-మేడ్చెల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**-పాల్గొననున్న రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఉప్పల్ 28 ( ప్రజా జ్యోతీ ప్రతినిధి)**

రాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సు నిర్వహణ ఏర్పాట్లను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించి జిల్లాయంత్రాగానికి తగు సూచనలు, సలహాలు తెలిపారు.
శామీర్ పేట లోని నల్సార్ యూనివర్సిటీలో ఆదివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నరాష్ట్రస్థాయి రెవెన్యూ సదస్సుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టరు ఆదేశించారు. రాష్ట్రంలోని రెవెన్యూ అంశాల పై అన్ని జిల్లాల రెవెన్యూ సిబ్బందితో తహాసీల్దార్ల స్థాయి వరకు మంత్రి సమావేశము కానున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆర్ ఐఈ లకు సూచంచిన విధంగా వారికి కేటాయించిన జిల్లా సిబ్బందిని దగ్గరుండి వారి హాజరు, సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఏర్పాట్లలో ఏలాం తి లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు అన్నారు.

# ఈ దారిలో నిత్యం ప్రమాదాలు





**- ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం**

**- గ్రామంలో 300 ఎకరాల ఆసామి ఉన్న మట్టిపోయకపోవడం వెనుక మర్మమేంటి**

**చేవెళ్ల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామం రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. శంకర్పల్లి, తంగెడపల్లి వికారాబాద్ నవాబ్ పేట్ , హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటారు. రోడ్డు చిన్నదైన వాహనాల రద్దీ బాగా పెరిగింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి పూర్తిగా కుంచించుకుపోయి స్వీటు నుండి ఫిట్ నర వరకు మట్టి కొట్టుకుపోయింది. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు పాసయే పరిస్థితి లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. చేవెళ్లలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేసుకునే బీర్ల వెంకటేష్ అనే వ్యక్తి శనివారం ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో వెంకటేష్ కాళ్లు చేతులు శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అతను చేవెళ్ళ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు. ఈ రోడ్డు శాంక్షన్ అయినప్పటికీ పనులు ప్రారంభించలేరు. ఊరెళ్ళ గ్రామంలో దాదాపు 300 ఎకరాల వరకు భూమి కొనుగోలు చేసిన ఆసామి ఉన్న గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయించకపోవడం వెనుక మర్మమేంటో శోచనీయం. ఇకనైన స్థానిక నేతలు స్పందించి రోడ్డు అయ్యేంతవరకు ఇరుప్రక్కన మట్టి పోసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంఈఓను సన్మానించిన డీఈవో

**చేవెళ్ళ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండల విద్యాధికారి (ఎంఈఓ) గా బాధ్యతలు స్వీకరించిన పురందాస్ ను శనివారం “టిఎస్ జిహెచ్ ఎంఏ” ఆధ్వర్యంలో రంగారెడ్డి డిఈఓ సన్మానించారు. చేవెళ్ల మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల పని చేసిన పురందాస్ ఇటీవల మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం రంగారెడ్డి జిల్లా డీఈఓ శుషింద్రర్ రావు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ... ప్రతి మండలంలోని విద్యాలయాలు విద్యాశాఖ నిబంధనల మేరకు నడిపించాలని అందుకు ఎంఈఓ లు శక్తి వంచన లేకుండా వృత్తి ధర్మం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.



# ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో మూసీ వరదల 116వ వర్ధంతి

**-పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ చైర్మన్ మణికొండ వేదకుమార్**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

1908 మూసీ వరదల 116వ వర్ధంతిని పురస్కరించుకొని ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్), సివిల్ సొసైటీ గ్రూపులతో కలిసి శుక్రవారం అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆవరణలోని ప్రాణధాత చింత చెట్టుకింద 16వ స్మారక, ఐక్య సమావేశాన్ని నిర్వహించారు. ఎఫ్.బీ.హెహెచ్ ప్రధాన కార్యదర్శి శోభా సింగ్ సభను స్వాగతించారు. అలాగే ఆవరణలో కొన్ని మొక్కలు నాటారు. ఎఫ్.బీ.హెహెచ్ అర్బన్, రీజినల్ ప్లానర్ మనికొండ వేదకుమార్ అధ్యక్షత వహించారు. స్మారక సమావేశం రామ్ నివాస్ పరాశర్ చింత చెట్టు యొక్క పాత్ర 1908 వరదల్లో దాని సహాయంపై అవగాహన కల్పించటంపై రచించిన 'ఆంకోన్ దేఖా హాల్ ఆఫ్ ఫ్లడ్స్' లావణి పాటను ఆలపించారు. ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఎస్.ఆర్.డీ ఆర్ఫనేజ్ విద్యార్థులు ప్రకృతిని ప్రధానాంశంగా తీసుకున్న స్వాగత గీతంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ ప్రసిద్ధ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన కృషిని స్మరించుకున్నారు. నగరంలోని నీటి వనరులను, మూసీ నదిని కాలుష్యం, ఆక్రమణల నుండి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. శుద్ధి చేసిన మిగతా నీటిని సురక్షితంగా నీటి వనరులు, మూసీ నదిలో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్



డా.జై కిషెన్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం కన్వీనర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ రమణ నాయక్, ఆర్కిటెక్ట్ మౌనిక జేబీఆర్ఏసీ, గవర్నమెంట్ సిటీ కాలేజ్ ప్రొఫెసర్ శ్రీనివాస్ దూసి, ఫిల్మ్ మేకర్ రఘురామ చంద్ర, ప్రఖ్యాత ఫోటో గ్రాఫర్ వీరేష్ బాబు, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ శ్రీరామ్ రాజ్, ప్రొ. అన్వర్ ఖాన్, ఎఫ్బీహెచ్ డైరెక్టర్ కట్టా ప్రభాకర్, కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ బాష్, నరహరి, రాజలింగం, సుభాష్ రెడ్డి, ఎండీ అఫ్జల్, తురాబ్, శివరాణి, ఇలియాస్, శ్రీధర్, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, సెయింట్ జోసెఫ్, ప్రగతి, రోస్ బడ్స్, సెయింట్ జోసెఫ్ స్కూల్స్ విద్యార్థి, అధ్యాపకులు, సివిల్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రొ.పిఎంకె రెడ్డికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు-2024

**ముషీరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

గుండె జబ్బులు తగ్గించేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం, నడక ప్రతినిత్యం అలవాటు చేసుకోవాలని ప్రముఖ కార్డియాలజిస్ట్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాల కార్డియాలజీ హెచ్ఓడి ప్రొ.డా. పి.కృష్ణ మాలకొండ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇండక్షన్ ప్రోగ్రాం, ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే.లక్ష్మణ్ నాయక్ నూతనంగా డిగ్రీలో ప్రవేశించిన విద్యార్థులకు క్రమశిక్షణ, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు-2024ను ప్రొ.డా.పిఎంకె రెడ్డికి టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రదానం చేశారు. డా.ఎన్.వనీత, డా.మీనాక్షి, డా.అరవింద్, డా.వెంకటేశ్వర్లు, సూర్య,



శ్రీధర్ రాజ్, బత్తుల హేమంత్, మెడికల్ కళాశాల కార్డియాలజీ పీజీ విద్యార్థులు పాల్గొని సీఎంకే రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం హర్షనీయం

**- యాచారం జడ్పీ హైస్కూల్ పిడి మల్లేష్**

**- క్రికెట్ పోటీలకు ఎంపికైన జడ్పీ హైస్కూల్ల విద్యార్థులు**

**యాచారం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలకు అండర్ -14 విభాగంలో ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమని శనివారం యాచారం పీడి మల్లేష్ తెలిపారు. జడ్పీ హైస్కూల్ యాచారం నుంచి మనోజ్, వినయ్, జడ్పీ హైస్కూల్ నందివనపర్తి నుంచి చరణ్ జడ్పీ హైస్కూల్ మేడిపల్లి నుంచి అఖిల్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చేనెల 2న గుర్రం గూడ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించే జిల్లా స్థాయి టోర్నమెంట్ లో పాల్గొననున్నారని తెలిపారు. ఈనెల 26న గురుకుల విద్యాపీఠ్ లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మెరుగైన క్రీడా నైపుణ్యాలతో జిల్లాస్థాయిలో



రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడీలు శ్రీనివాస్, భాస్కర్, కోచ్ శంకర్ పాల్గొని ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

# అక్టోబర్ 10న ఇండియన్ ఆయిల్ అల్ట్రా సైక్లింగ్ రేస్ 2వ ఎడిషన్ ప్రారంభం




**ముషీరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన ప్రముఖ ఇండియన్ ఆయిల్ రేస్ 'అల్ట్రా సైక్లింగ్ రేసు' రెండవ ఎడిషన్ జమ్మూ-కాశ్మీర్లోని అశ్రీనగర్ నుంచి అక్టోబర్ 10వ తేదీన ప్రారంభం కానుందని ఐఓసీఎల్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ రేసు కాశ్మీర్ నుంచి ప్రారంభమై కన్యాకుమారి వద్ద ముగుస్తుందన్నారు. ఈ రేస్ లో భాగంగా 12 రాష్ట్రాల గుండా 3758 కి.మీల దూరాన్ని పూర్తి చేయనున్నారని తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్) ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుందన్నారు. దేశంలోని క్రీడల వృద్ధికి సంస్థ నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. ఈ రేసును వరల్డ్ అల్ట్రాసైక్లింగ్ అసోసియేషన్(డబ్ల్యూయూసీఏ) గుర్తించడమే కాకుండా రేస్ అక్రాస్ అమెరికా(ఆర్ఏఏఎం) క్వాలిఫైయర్ ఈవెంట్(ఆర్.క్యూ) గానూ పరిగ నిస్తున్నారని తెలిపారు. రేస్‌ను పూర్తి చేసిన వారు ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అల్ట్రా-5 సైక్లింగ్ రేసు అయిన రేస్ అక్రాస్ అమెరికాలో పాల్గొనేందుకు అర్హత పొందుతారని తెలిపారు.

# బోడుప్పల్ వక్ఫ్ బోర్డు బాధితులకు త్వరలో పరిష్కారం



**ఉప్పల్ 28 ( ప్రజా జ్యోతి ప్రతినిది )**

బోడుప్పల్ వక్ఫ్ బోర్డు భాదితుల గోసకు అతిత్వరలోనే జేపీసి నివేదిక ద్వారా పరిష్కార మార్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారుసంవత్సరాలుగా మేడ్చల్ నియోజకవర్గంలోని బొడుప్పల్ మరియు ఘట్కేసర్ ప్రాంతాల్లోని వక్ఫ్ బోర్డు అరాచక ఉత్తర్వుల వల్ల ఇబ్బందులు పడుతున్న 15 వేల కుటుంబాల గోస చిరుదీపంగా వచ్చిన వక్ఫ్ చట్ట సవరణ కొరకు ఏర్పాటు చేసిన జేపీసి బోర్డు చైర్మన్ జగదాంబిక పాల్ మరియు కమిటీ సభ్యులను మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ తో కలిసి మరొక సారి విన్నవించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన వారికి ఈ సమస్య తీవ్రతను తెలిపిన క్రమంలో దేశవ్యాప్తంగా ఇదే విధమైన వక్ఫ్ బోర్డు బాధితుల కన్నీటి గాథలను తమ కమిటీ ఇచ్చే నివేదికలో పేర్కొని వారందరికీ తప్పక అతి త్వరలోనే న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## ఐటిసి ఆధ్వర్యంలో పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై చర్చ




ముషీరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :

ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో 'బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్(పెద్ద కలలు మీ ఊహలకు రెక్కలు తొడగండి) అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు(మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్(డిఎం-నిమ్హాన్స్), రెవ రోహన్ డి అల్మేడా(ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో 'ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్'(పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా నిలుస్తుందని, అది సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది. కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయ పడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

## కబడ్డీలో కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఆవుల పద్మ




హైదరాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నల్లకుంటకు చెందిన కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు అండర్-17 కబడ్డీలో 2వ స్థానంలో, అండర్ 14లో 3వ స్థానంలో నిలిచారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68వ కబడ్డీ, ఖో ఖో టోర్నమెంట్ 2024-25 కాచిగూడలో నిర్వహించింది. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన అండర్-14, 17 విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన టీమ్ లకు విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి బహుమతులను అందజేశారు. కప్ తో పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు కేర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ సన్మానించి అభినందించారు.

# ఘనంగా విప్లవ వీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

-భారత స్వాతంత్రోద్యమంలో అత్యంత ప్రభావశీల విప్లవకారుడు భగత్ సింగ్

-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్

ఉప్పల్ 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)




మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. అని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని భారత స్వాతంత్రోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీలి విప్లవకారుల్లో అతను ఒకడు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడ పడుతున్నాడు. చరిత్రకారుడు కె.ఎన్. ఫణిక్కర్ ప్రకారం భగత్ సింగ్ భారత దేశంలో ఆరంభ మార్క్సిస్ట్ అని అన్నారు. భగత్ సింగ్ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపన సభ్యుల్లో ఒక్కడు. భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. హిందుస్థాన్ గణతంత్ర సంఘం లో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనతి కాలంలోనే అందులోనే నాయకుల్లో ఒక్కడుగా ఎదిగిన అతను. ఆ తర్వాత దానిని హిందుస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘం గా మార్చాడు. భారత్ బ్రిటన్ రాజకీయ ఖైదీలను సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైల్లో 64 రోజులు నిరాహార దీక్షలు చేపట్టాడు. లాహోర్ లో పోలీస్ ఆఫీసర్ యొక్క హత్యలో పాల్గొన్నందుకు భగత్ సింగ్, రాజ్ గుర్ మరియు సుఖదేవ్ లను 24 మార్చి 1931 ఉరిశిక్ష విధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్,మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి. హెచ్ మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, అధ్యక్షులు ఉప్పల కొమురయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, ఇస్తారి, బొందయ్య, పి ఆండాలు, నర్సమ్మ, జయమ్మ, ఆర్టీసీ కార్మికులు భాస్కర్, ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్లపూర్ లో యూనియన్ బ్యాంక్

-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో బ్యాంక్ ఏర్పాటు

-త్వరలో అందుబాటులోకి రానున్న బ్యాంక్ సేవలు

-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు%అ%కి కృతజ్ఞతలు తెలిపిన మాజీ జడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, గ్రామ ప్రజలు

సిద్దిపేట(చిన్నకోడూరు)ప్రజాజ్యోతి:




మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న క్రమం లో ప్రజలకు బ్యాంక్ సేవల్లో ఆదర్శం గా నిలిచింది. సిద్దిపేట నియోజకవర్గం లో దాదాపు 30కు పైగా బ్యాంక్ లు అందుబాటులోకి తెచ్చారు.యూనియన్ రీజినల్ బ్యాంక్, ఎస్ బీ ఐ రీజినల్ బ్యాంక్ లతో పాటు ఇతర బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. చిన్నకోడూర్ మండలం లో, జక్కపూర్ గ్రామంలో ఇప్పటికే యూనియన్ బ్యాంక్ సేవల తో పాటు డిసిసిబి బ్యాంక్ సేవలు లాంటివి కుడా ఏర్పాటు చేశారు అందులో భాగంగా చిన్నకోడూర్ మండలం చంద్లపూర్ గ్రామంలో కొత్తగా యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులో కి రానున్నాయి. బ్యాంక్ ప్రారంభం చేసిందుకు ప్రజలకు సేవలకు అందించెందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.త్వరలోనే ప్రారంభం కానుంది. త్వరలో చంద్లపూర్ లో యూనియన్ బ్యాంక్ సేవలు చిన్నకోడూర్ మండలం చంద్లపూర్ గ్రామం లో యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులో కి రానున్నాయ్. చంద్లపూర్ గ్రామం లో రంగనాయక సాగర్.. ఇరిగేషన్ శాఖ కార్యాలయాలు, ఫార్మసీ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్, ఉమెన్స్ పాలిటెక్నిక్ ఇలా అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో బ్యాంక్ సేవలు ఇక్కడ అవసరం ఉన్నాయి కావునా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ముందు చూపుతో.. భవిష్యత్ కు ఉపయోగపడేవిధంగా గతం లోనే యూనియన్ బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేశారు త్వరలోనే అందుబాటులోకి రానుంది.. ఎన్నో ఏళ్లకల... ప్రజలకు బ్యాంక్ సేవలు చందలాపూర్ గ్రామం లో

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో బ్యాంక్ సేవలు అందుబాటులోకి రానున్నాయని గ్రామ ప్రజల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కి మాజీ జడ్పి చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ గారు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం, జనాభా పెరగడం, ఈ ప్రాంతం లో విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టు లు ఏర్పాటు కావడం ఇక్కడ రైతులు, దాదాపు 2వేల మంది పెన్షన్ దారులు ఉన్న దృష్ట్యా ఎమ్మెల్యే హరీష్ రావు ని ప్రజలు కోరరు ఈ మేరకు గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు అయింది.. ఈ సేవలు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి రావడం చాలా సంతోషం, ఎన్నో ఏళ్ల కల నేరవేరిందని చెప్పారు..త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి వస్తుందని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకులంలో చాక్ డౌన్ - పెన్ డౌన్

కౌడిపల్లి (ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు గురుకుల విద్యా జేఏసీ పిలుపు మేరకు శనివారం టిటిఅర్ ఈఐటిఏ ఆధ్వర్యం లో చాక్ డౌన్, పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు విధులకు హాజరై తరగతిగది బోధన, కార్యాలయ పనులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు శాశ్వత భవనాలను సమకూర్చాలి.అన్ని గురుకులాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. 0 1 0 పద్దు ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలి.గురుకులలో నిధుల లోటు తీర్చడానికై ఆర్థిక శాఖ ద్వారా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ బిల్లులను సత్వరం విడుదల చేయాలి. అశాస్త్రీయమైన కొత్త టైం టేబుల్ ఉపసంహారించుకుని 9 నుండి 4:30 వరకు గల పాత టైం టేబుల్ ను పునరుద్ధరించాలి. నైట్ స్టే, హాలిడే డ్యూటీలు చేసిన టీచర్లకు సిసిఎల్ లేదా వీక్ ఆఫ్ ప్రకటించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే గొడుగు కిందకు చేర్చి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి. ఉద్యోగులందరికీ




హెల్త్ కార్డులు మంజూరు చేయాలి . అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాఠశాల ప్రిన్సిపల్ ద్వారా గురుకులం సెక్రటరీకి మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ ఫణికుమార్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవాని తో పాటు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పర్యావరణ హితం పరిరక్షణే అభిమతం

**-తమిళనాడు నుండి చార్లెస్ ప్రస్థానం**

**-45 వేల కిలోమీటర్లు పైనే సైకిల్ యాత్ర**

**-సైకిల్ యాత్ర చేస్తూ కొల్చారం చేరుకున్న చార్లెస్**

కొల్చారం (ప్రజాజ్యోతి )

పర్యా వరణ హితం పరిరక్షణే తన అభిమతమని చాటిచెబుతున్నాడు. తమిళనాడు రాష్ట్రంలోని సమ్మక్కల్ జిల్లా కేంద్రానికి చెందిన అంబూ చార్లెస్ 66 ఏళ్ల వయసులోనూ అలు పెరగక పయనం సాగిస్తున్నారు. పర్యావరణం ఏవిదంగా దెబ్బతింటుంది. అందుకు కారణాలా ఏమిటి" భవిష్యత్తులో మానవ మనుగడకు పర్యావరణాన్ని ఏలా సంరక్షించాలి అనే అంశాలను తెలియ జేస్తూ దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టారు. తిరిగే అన్నిచోట్లా ప్రజలతో పాటు పాఠశాలల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నాడు, సైకిల్ యాత్ర చేస్తూ శని వారం కొల్చారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంఏ (సోషియాలాజి ) చదివిన తాను తన వంతుగా ఏదైనా చేయాలని లీ 2005 ఏప్రిల్ 22 న దేశ వ్యాప్త సైకిల్ యాత్ర చేపట్టానన్నారు. ఇప్పటివరకు 20 రాష్ట్రాల్లో 3 వేల కిలోమీటర్లకు పైనే ప్రయాణం చేసినట్లు తెలిపారు. విభిన్న భాషలకు చెందిన వారు తనను ఐ ఎంతో ఆదరిస్తున్నారని, పర్యావరణంపై తాను చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఏడుపాయల టి జంక్షన్ వద్ద పర్యావరణ పరిరక్షణ పై ఆయా దుకాణాల యాజమాన్యంకు అవగాహనా కల్పించారు. కేరళ నుండి జమ్మూ కాశ్మీర్ వరకు దరాబాద్ మీదుగా వయా మెదక్ చేరుకున్న అన్బు చార్లెస్ నాగ్ పూర్ వెళ్ళనున్నట్టు తెలిపారు.




# ఉపాధ్యాయుల సర్దుబాటు విడుదలైన జీవో నెంబర్ 25 ని సవరణ చేయాలి

**-ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి**

**-జాక్టోచైర్మన్ రాజగోపాల్ గౌడ్**

మెదక్ ( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 28,



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం లోని నందిగామ, కల్వకుంట్ల, నార్లపూర్, చల్మెడ నిజాంపేట్, నస్కల్ పాఠశాలల్లో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పేర్కొంది. 11 నుంచి 60 వరకు విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే బోధించడం అనేది పరోక్షంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమే తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ను ఏర్పాటు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుంది ఒకవైపు కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నింపుతామని మరోవైపు డీఎస్సీ 2008 లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని




తెలుపుతూ ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించటం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నాం జీవో నెంబర్ 25 ద్వారా హేతుబద్ధీక రించితే ఉపాధ్యాయులందరినీ ఎక్కడ ఉంచుతారు... ప్రతి మండలానికి ఒక పూర్తి స్థాయి ఎంఈఓ నియమించటాన్ని హర్షిస్తున్నాం.. కానీ దీనిలో ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని పాటించి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ లుగా బాధ్యతలు అప్పగించాలని జాక్టో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఇట్టి కార్యక్రమం లో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నాయకులు నరేష్, సతీష్, మండలాల బాధ్యులు శ్రీకాంత్, నర్సిములు,ఎల్లం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలు భేదాలు లేకుండా కలిసి ఉండాలి...

**- పంచాయతీ కార్యదర్శి సంతోష్**




మనోహరాబాద్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి )

మండల పరిధిలో కొండాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బిసి అనే కుల మతాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ గ్రామసభలో తెలిపారు.శనివారం నిర్వహించిన గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ కుల మతాలు బేధాలు లేకుండా దైవ దర్శనాలు కలిసి భోజనాలు చేసే విధంగా ఉండాలి.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కలిసికట్టుగా ఉంటే కలదు సుఖంగా అన్నట్లుగా గ్రామస్తులందరూ ఏకమై ఉంటే కొండాపూర్ గ్రామం ఏకతాటిపై ఉంటదని ఆయన అన్నారు. ఇదిలా ఉంటే మండలంలో కొన్నిచోట్ల కుల మతాల పేరుతో పలుకుడవలకు దారి తీస్తున్నాయి అలా కాకుండా మన గ్రామం కలిసి ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి సంతోష్ అన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని వాటిని తక్షణమే పరిష్కరిస్తామని ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ఎల్లవేళలా ఉంటామని పంచాయతీ కార్యదర్శి సంతోష్ తెలిపారు.

# కో కో క్రీడలలో జిల్లాస్థాయిలో ఎన్నికైన నెక్సస్ పాఠశాల విద్యార్థులు

నారాయణఖేడ్:



పట్టణంలోని మున్సిపల్ పరిధిలో నెక్సస్ టెక్నో స్కూల్ నుండి కో కో క్రీడలలో జిల్లా స్థాయిలో ఎన్నికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ తెలిపారు, ఎన్నికైన విద్యార్థులు ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎన్నికయ్యారు, కళాశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, కిషన్ లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి క్రీడలలో ప్రతిభ కనబరచడం, ఈ ప్రాంతానికి మరియు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోరవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు, ఎన్నికైన విద్యార్థులకు శాలువ కప్పి సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో పిఈటి వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజనెల్లిలో స్వచ్ఛత హి సేవా




**జహీరాబాద్, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన కోహిర్ మండల్ లో రాజనెల్లి గ్రామపంచాయతీ ఎం పి ఓ పి వినోద్ కుమార్, ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించిన స్వచ్ఛత సమస్కారం సేవా కార్యక్రమంలో భాగంగా రాజనెల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ ఆనందం, గ్రామపంచాయతీ కార్మికులతో పలు కాలనీలో పర్యవేక్షిస్తూ పరిశీలించారు, లోతట్టు ప్రాంతం జన సంచార ప్రదేశాలు నివాస గృహాలు తదితర ప్రదేశాల్లో నిలువ ఉన్న అపరిశుభ్ర నీటిని తొలగించి ప్రకృతి వనంలో గడ్డిని తొలగించి ప్రభుత్వం శుభ్ర పరిచారు. గ్రామ పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం క్రీడ ప్రాగానం ఎంపీ ఓ వినోద్ కుమార్ సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ నిర్వహించి పంచాయతీ సెక్రెటరీ సూచనలు తెలియజేశారు. రికార్డుల నిర్వహణ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సెక్రెటరీ పాత్ర ఎంతగానో ఉంటుందని అధికారి సూచించారు, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో భగత్ సింగ్ జయంతి వేడుకలు....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మండల బిజెపి నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. స్వాతంత్ర సంగ్రామంలో చిన్న వయసులోని స్వాతంత్రం కోసం భగత్ సింగ్ ప్రాణాలు అర్పించాడని.. ఆయన చేసిన త్యాగం మరువలేనిది అని వారి పేర్కొన్నారు.. యువత ప్రజలు భగత్ సింగ్ బాటలో పయనించాలని భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్.. మంగళి కృష్ణ సుభాష్. బుగుడాల కృష్ణ.. శ్రీహరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.....

# నేటి బాలలే రేపటి పౌరులు







**-నాణ్యమైన గుణాత్మక విద్య నేర్చుకుని ఉన్నత శిఖరాల చేరుకోవాలి**

**-మెదక్ తెలంగాణ సోషల్ వెల్ఫే రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య.**

**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్-28,**

నేటి బాలలే రేపటి పౌరులు నాణ్యమైన గుణాత్మక విద్య నేర్చుకుని ఉన్నత శిఖరాల చేరుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య విద్యార్థినులకు సూచించారు. శనివారం ఎస్సీ ఎస్టీ కమిషన్ మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరుచుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ, శంకర్ , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,అదికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేయాలి





**-డీసీఎంఏస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**

పట్టేదారుపాసుపుస్తకం ఉండి వ్యవసాయ సహకార సంఘంలో రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ జరగాలని డిసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగి రమేష్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు మండల పరిధిలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులతో మహాజనసభ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్( డి సి ఎం ఎస్) వై చైర్మన్ అరిగే రమేష్ కుమార్ మాట్లాడుతూ సహకార సంఘం కోటి రూపాయలు ఉన్న టర్నోవర్ ను ఆరు కోట్ల రూపాయల వరకు అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు రైతులకు ఇబ్బందులు కలగకుండా సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అవసరమైన మేరకు యూరియా పాస్ పెట్ ఎరువులను నాణ్యమైన ధరలకు అందజేస్తున్నామని వెల్లడించారు. రంగంపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం స్థిరాస్తులు చాలా వరకు ఉన్నందున వాటిని కాపాడుకోవడానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంఘ సభ్యుల నిర్ణయం మేరకు ఫెన్సింగ్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి సీజన్లో రైతుల సౌకర్యార్థం గ్రామాలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం తూకం మిషన్ లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. రంగంపేట సహకార సంఘంలో రుణాలు పొందిన కొందరు రైతులకు ప్రభుత్వం చెప్పిన విధంగా రుణమాఫీ జరగలేదని రుణమాఫీ జరగని రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సహకార సంఘము ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, డైరెక్టర్లు ప్రవీణ్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, దుర్గేష్ గౌడ్, మాందాపురం సాయిలు, ఆకుల రాములు, సంగమేశ్వర్ రెడ్డి, సమన్వయ శాఖ మాజీ మండల శాఖ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, రాజా గౌడ్, సీఈఓ నవీన్, సిబ్బంది బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు తొలి ప్రాధాన్యం





**-ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**

**-పిల్లల విషయంలో రాజీ పడేదే లేదు**

**నారాయణఖేడ్:**

విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉన్నందున విద్యకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఖేడ్ మండలం జూకల్ శివారులోని ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులం, ఆదర్శ డిగ్రీకళాశాల, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలను అకస్మికంగా తనిఖీ చేశారు. బీసీబాలుర గురుకులంలో తరగతి గదులను సందర్శించి బోధనాతీరును పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకోవడంతోపాటు వారితో కలిసి భోజనం చేశారు. గురుకుల ఆవరణలో హైమాస్ట్ దీపాలు, పాడైన ఆర్వోప్లాంటు, ఫ్యాన్లకు మరమ్మతులు తదితర అవసరమైన పనులన్నీ దసరా సెలవుల్లో పూర్తిచేయిస్తామని హామీనిచ్చారు. మరుగుదొడ్ల దుర్వాస వస్తుండడం, పిల్లల దుస్తులు మాసిపోయి ఉండడం, పిల్లలతో భోజనం వడ్డించే పనులు చేయిస్తుండడం పట్ల వైస్ ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో ఎలాంటి పనులు చేయించకూడదని, భోజనం నిర్వాహకులే పిల్లలను భోజనం వడ్డించాలని ఆదేశించారు. పాఠశాల క్యాంపస్ గ్రౌండ్‌లో హైమాస్ట్‌లైట్ ఏర్పాటు, ఫ్యాన్ల మరమ్మతులు, ఆర్వో ప్లాంటు మరమ్మతుల గూర్చి మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌కు ఆదేశించారు. మౌళిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు అసౌక్యం కలుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. పలు సమస్యలపై ఆర్సీవో సంతోషికి ఫోన్‌లో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులకు క్వాలిటీ చదువు, భోజనం వడ్డించాలని సూచించారు. అన్ని తరగతి గదులను కలియతిరిగి పలు పాఠ్యాంశాల్లో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం సాంఘీక సంక్షేమ గురుకులంలో కలియదిరిగి పరిశీలించి అవసరమైన పనులకుగాను ఇంజనీరింగ్ శాఖ అధికారులను పిలిపించి అంచనాలు రూపొందించాలని సూచించారు. కన్వెన్షన్‌హాల్‌ను సందర్శించి దాన్ని మున్సిపాలిటీకి అప్పగిస్తున్నామని, జాతీయ రహదారిపై ఉన్నందున దుకాణాల ఏర్పాటుకు అద్దెకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ దారం శంకర్‌కు సూచించారు. నాయకులు రమేష్ చౌహాన్, కౌన్సిలర్లు వివేకానంద్, మాజీద్, రాజేష్ చౌహాన్, రామకష్ణ, రమేష్ చౌహాన్, అవుటిశంకర్ ఉన్నారు.

# ఏఈవోల సమస్యలపై కలెక్టర్ కు వినతి



**మెదక్ ప్రజాజ్యోతి :**

ఏ ఈ ఓ ల పై డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో అదనపు భారాన్ని మోపుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విధానం నుండి ఏఈఓ లను మినహాయించాలని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించాలని శనివారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వద్ద టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఏఈవోలు కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారానే క్షేత్రస్థాయిలో అందుతున్నాయని డిజిటల్ క్రాఫ్ సర్వే పేరుతో అదనపు భారాన్ని మోపడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు యండి ఫజలుద్దీన్, ఏఈవోలు రాజశేఖర్, వినీత్, శేఖర్, తదితర ఏ ఈ ఓ లు ఉన్నారు.

# ప్రభుత్వ బడికి..ప్రింటర్ అందజేత



**పాపన్నపేట,సెప్టెంబర్ 28 న్యూస్ :**

సర్కార్ బడికి తోచినంత సహాయం చేసేందుకు వారు ముందుకు వచ్చారు. వివరాల లోకి వెళితే..మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధి లోని పొడిచన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన గంగుల రజనీకాంత్ రెడ్డి శనివారం ప్రింటర్ అందజేశారు. అలాగే గ్రామ ఉపాధ్యాయ బృందం పోర్టబుల్ సౌండ్ సిస్టమ్ పరికరాలను అందజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్,ఉపాధ్యాయ దాతలు సతీష్ గౌడ్,కనకరెడ్డి,రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 28**

మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో శనివారం రోజున శ్రీ శివ పంచాయితీలు బాల వీర హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాత మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా కంది శ్రీనివాస్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ):**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే ( ఐ జే యూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు ఉత్తర్వులు జారీ చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో వివిధ దినపత్రికలలో పనిచేశారు. ప్రస్తుతం జిల్లా ఫయనీర్ దినపత్రిక జిల్లా ప్రతినిధిగా,సిద్ధిపేట టైమ్స్ డిజిటల్ దిన పత్రిక డైరెక్టర్ గా, కొనసాగుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా అక్రిడిటీషన్ కమిటీ సభ్యునిగా, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం, ఉమ్మడి జిల్లాకో కన్వీనర్ గా, మెదక్ పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్ గా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి సభ్యులు గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణలకు, ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా నియమించి నందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామీణ విలేకరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తాను అన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ కు అంతరాయం



**జహీరాబాద్, సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ పరిధిలోని ఝరాసంగం, న్యాల్కల్, కోహీర్, రాయికోడ్, మొగుడం పల్లి, జహీరాబాద్ మండలం తో పాటు పట్టణ పరిధిలో అదివారం రోజున ఉదయం 09:30గంటల నుంచి 1:00 వరకు వరకు 132 కే వి జహీరాబాద్ సబ్ స్టేషన్ యందు విద్యుత్ మారమ్మతులు దృష్టిలో ఉంచుకొని క్రింది ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని డిఈ లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ప్రజల వాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించగలరని కోరుతున్నామని డి ఈ లక్ష్మి నారాయణ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న కమిషన్ చైర్మన్

**-ఏడుపాయల్లో గంగమ్మ పరుగులు**




**పాపన్నపేట,సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**

పుడమి సాక్షిగా ప్రకృతి ఒడిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.వనదుర్గా ప్రాజెక్టు నిండి ఏడుపాయల్లో గంగమ్మ పరుగులు తీస్తోంది.ఆలయం ముందు నుండి నీటి ప్రవాహం నిజాంసాగర్ ప్రాజెక్టు వైపు కొనసాగుతుంది.ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు.కాగా శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి శంకర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఘనంగా వారికి సన్మానం చేసి మాత జ్ఞాపికను అందజేశారు.ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ,శంకర్,జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు,రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి,ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# టేక్మాల్ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి






**-డీపీఓ యాదయ్య**

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల కేంద్రమైన టేక్మాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకి ముఖ్య అతిథిగా డిపిఓ యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామ ప్రజల సమక్షంలో ఆయన చర్చలు జరిపారు.. అలాగే రాబోయే పది రోజులలో డాక్టర్ వాటర్ ప్లాంట్ పునః ప్రారంభించడానికి కృషి చేస్తానని రాకేష్ తెలిపారు.. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సమస్యపై గ్రామ ప్రజల సూచన మేరకు ప్రతిరోజు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని రాకేష్ హామీ ఇచ్చారు. అలాగే స్వచ్ఛతాహి సేవ- 2024 పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామం స్వచ్ఛతగా ఉండేలా చూడాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తులు పంపిన చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య,ఏపిఓ రియాజుద్దీన్,గ్రామ కార్యదర్శి రాకేష్ కుమార్, మిషన్ భగీరథ ఎయ్ సాయి కృష్ణ,వైద్య సిబ్బంది భూదేవి, అంగన్వాడీలా సూపెర్వైజర్ శైలజ,అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బిఆర్ఎస్ నేతలు రవి,నాయికోటి భాస్కర్,కమ్మరి సిద్దయ్య,వివిధ పార్టీల ముఖ్య నేతలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన క్రీడోత్సవాలు






**-అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**మెదక్ ( ప్రజాజ్యోతి ), 28 సెప్టెంబర్,**

జిల్లాస్థాయి యువజన మరియు క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం రోజున స్థానిక అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల్లో అదనపు కలెక్టర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంల జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు (08) జిల్లాలో గల యువత పెద్ద ఎత్తున పాల్గొని క్రీడలలో పాల్గొన్నారు అని చెప్పారు.వివిధ సాంస్కృతిక పోటీలను ప్రదర్శించడం జరిగిందని వివరించారు. వివిద వేషదారణంలో పాల్గొని డ్యాన్సులు, పాటలలో అలరించాయని చెప్పారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని క్రీడలు మానసిక శారీరక వ్యక్తిగత ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో క్రీడలను అలవర్చుకుని తన ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గని గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో శరణ నవ రాత్రి దుర్గాదేవి దసరా మహోత్సవములు

**జహీరాబాద్, సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ శరన్నవ రాత్రి దుర్గాదేవి దసరా మహోత్సవములు ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభం కానుంది స్వస్తిశ్రీ క్రోధి నమ సంవత్సరము అశ్వయుజ శుద్ధ పాడ్యమి గురువారం మూడవ తేదీ నుండి 12వ తేదీ శనివారం వరకు దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ అధిపరశక్తి అఖిలాండకోటి బ్రహ్మండ నాయకి ఇచ్చశక్తి జ్ఞాన శక్తి క్రియ శక్తి స్వరూపిణి అయినటువంటి శ్రీశ్రీశ్రీ పార్వతి దేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవమేతముగా నిర్వహించుటకు నిర్ణయించడమైనది ప్రతిరోజు పూజా కార్యక్రమాలు మూడవ తేదీ నుండి ప్రతిరోజు ప్రాతం కాలం సమసయమును అమ్మవారికి అభిషేక అలంకారము మరియు ఉదయం 9:30 నుంచి భక్తుల చేత విగ్నేశ్వర పూజ చతుష్టి సహిత ఆవరణనర్చలు మరియు లలిత హెూమం చేయించబడును తదుపరి ఉభయ దాతలకు తీర్థ ప్రసాదాలు వినియోగించు కోవాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు



కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రాజి మార్గమే రాజా మార్గం







**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద**

మెదక్ (ప్రజాజ్యోతి )

కేసుల్లో ఇరికి కోర్టు, పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద స్పష్టం చేశారు.

మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ప్రసంగించారు. ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈరోజు జరిగిన లోకదాలతో 3034 కేసులు రాజీ కుదర్చడం జరిగిందని ఇందుకుగాను 76, లక్షల 13 వేల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి లక్ష్మీ శారద సీనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ జితేందర్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్ తో పాటు కోర్టు సిబ్బంది న్యాయవాదులు స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణలో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ



ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించి వ్యాధుల నివారణ కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, న్యాయవాదులు, పోలీస్, కక్షిదారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 271 కేసులు పరిష్కారం




జహీరాబాద్, సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ కోర్టు విభాగంలో ఒక ఎస్ ఓ పి కేసు, 58 బ్యాంకు పిఎల్సీ మరియు 1 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కారం కాగా బ్యాంకు పిఎల్సి, ఎస్ ఓ పి మరియు సైబర్ క్రైమ్ కేసుల నుండి 70,51,537/- రూపాయలు వసూలు అయ్యాయని అలాగే జూనియర్ కోర్టు విభాగంలో సివిల్ 1 కేసు, క్రిమినల్ కాంపౌండ్ 62 కేసులు, 99 సెకండ్ క్లాస్ కేసు, 49 అడ్మిషన్ కేసులు పరిష్కారం కాగా 1,32,000/- వసూలు అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు




నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 28 సెప్టెంబర్

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు కళాశాలలో నూతనంగా చేరిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అరవించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షాజహాన్ ఖమర్ సుల్తాన్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడానికి ఎంతో గాను దోహదపడుతుందని విద్యార్థులు అందరూ ఐకమత్యంగా ఉండి మంచిగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు,వనిత,కోదండరాములు,ఉమాదేవిరామకృష్ణ,దశరథం,ముజఫర్,రాఘవేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపద సమయములో ఆదుకునే 108 అంబులెన్స్ సేవలు




జహీరాబాద్, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం ఝరాసంగం మండల కేంద్రానికి జూలై మాసంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినటువంటి 108 అంబులెన్స్ అభినందించెదగ ఎన్నో సేవలు అందించి ఇటీవల ఒక్క ఏడాది పూర్తి అయింది ఇది పురస్కరించుకొని రెండవ ఏడాది లోకి ప్రవేశిస్తున్న స్థానిక ఝరాసంగం అంబులెన్స్ గురించి ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. అన్ని అత్యవసర పరిస్థితులలో మరియు గర్భిణీ స్త్రీలు 108 కాల్ చేయగా తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని వాహనంలోనే రోగి ఆరోగ్య పరిస్థితిని ముందస్తుగానే శిక్షణ పొందిన టెక్నీషియన్ పసిగట్టి బిపి పల్స్ చెక్ చేస్తూ రోగికి ఆక్సిజన్ లెవెల్స్ పసిగట్టి ఇ ర్ సి పి( ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫిజీషియన్) సూచనల మేరకు ప్రాథమిక చికిత్స అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని అవసర మైతే ఏరియా ఆసుపత్రికి చేరా వేస్తారు. ఝరాసంగం మండల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్. ఇప్పుడు 108 వాహనంలో అన్ని రకాల వసతులు ఉన్నాయి. ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు అందుబాటు లో ఉన్న ప్రతి పరికరం వినియోగించి ఆసుపత్రికి తరలించే లోగా ప్రథమ చికిత్స అందిస్తాం. ప్రమాద స్థలంలో ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోతుంటారు. ఈ సమయంలో ప్రమాద స్థలంలోని మినీ ఆక్సిజన్ సిలిండర్ ద్వారా కొద్దిసేపు రోగి ప్రాణాలు కాపాడగలుగుతాం. ముఖ్యంగా పాయిజన్ కేసుల్లో నోటి నుంచి వచ్చే నురుగు ను కొంత బయటకు తీస్తే గొంతు ద్వారా స్వాస తీసుకుని రోగి ప్రాణులతో బయటపడి అవకాశం ఉంటుంది. అటువంటి పరికరం ఇప్పుడు 108 లో అందుబాటులో ఉన్నది. మరియు రోగి కి బీపీ పల్స్ తెల్సుకొనే మానిటర్ అందు బాటులో ఉంది. ఝరాసంగం మండలంలోని వివిధ ప్రాంతాలనుండి నెలలో 90 నుండి 100 అత్యవసర సమయంలో అంబులెన్స్ ద్వార సేవలను అందిస్తున్నాము, హుస్సేన్ జిల్లా కోర్డినేటర్ అన్నీ అత్యవసర సమయంలో బాధితులకు సేవాలందిస్తు నందుకు చాలసంతోషంగా ఉంది, 108 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి అంబులెన్స్ సేవా లను మండల ప్రజలు సద్వినియోగం చేసికోవాలి బి.శంకర్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పైలట్ మల్లయ్య పాల్గొన్నారు.

# అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు



నాగర్ కర్నూల్,ప్రజా జ్యోతి 28 సెప్టెంబర్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లిమెంటరీ పరీక్షలను అక్టోబర్ 3 నుండి అక్టోబర్ 9 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ స్కూల్ ఎస్ఎస్సి,ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించబడతాయని,ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ ఐదవ తరగతి పరీక్షలను నాగర్కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు డీఈవో తెలిపారు.అదేవిధంగా అక్టోబర్ 16వ తేదీ నుండి అక్టోబర్ 23వ తేదీ వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంల ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ విద్యార్థులకు ఆయే షెడ్యూల్లోనే పరీక్షలు ఉంటాయని మరిన్ని వివరాలకై నాగర్కర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్ ని సంప్రదించాలని డీఈఓ కోరారు.

# పోలీస్ స్టేషన్ లో దస్త్రాలను పరిశీలించిన: ఎస్పీ



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్ స్టేషన్లో నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ శనివారం డీఎస్పీ కార్యాలయానికి యాన్యువల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించి క్షుణ్ణంగా రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ సిబ్బందితో ముఖాముఖి గా మాట్లాడి సమస్యల పట్ల ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. అంతకుముందు యాన్వల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా అచ్చంపేట పోలీస్ స్టేషన్కు వచ్చిన ఎస్పీ కి అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ బొకే అందించి స్వాగతం పలికిన అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పీ పల్లె శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, అమ్రాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ అచ్చంపేట పరిధిలోని డివిజన్ ఎస్సైలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల పై దాడులు అరికట్టాలి







- -ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలి
- -అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి
- -ఎస్సీ,ఎస్టీ పెండిగ్ కేసులు సమస్యలు పరిష్కరించాలి
- -ప్రతి నెలలో పౌర హక్కుల రోజు ను నిర్వహించాలి
- -ప్రతి మూడు నెలలకు ఒకసారి మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించాలి
- -అంబేద్కర్ విగ్రహం పై దాడులు చేసిన వారిని శిక్షించాలి
- -మెదక్ పట్టణం లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలి
- -క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి
- -మెదక్ పట్టణం లోని ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాన్ని బినామీల నుంచి రక్షించాలి
- -గౌతోజిగూడ లో సహపంక్తి భోజనం ఏర్పాట్లు చేయాలి
- -ఎస్సీ, ఎస్టీల సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలి
- -జిల్లా ల్యాండ్,అట్రాసిటీ కేసుల సమీక్ష సమావేశం లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మెదక్ ( ప్రజాజ్యోతి )

కలెక్టరేట్లో శనివారం ల్యాండు, అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ ,శంకర్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సీ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ ల పెండింగ్ కేసుల



పరిష్కరించాలని ,ఎస్సీ, ఎస్టీ లపై దాడులు అరికట్టలని, బాధితులకు నష్ట పరిహారం త్వరిత గతిన అందించాలని,ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం జరుపాలని,మెదక్ పట్టణం లో ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాలపై దృష్టి సారించాలన్నారు. మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పున:ప్రతిష్టించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల దాడులను సహించేది లేదన్నారు. గౌతోజీగుడ లో జరిగిన సంఘటనలో నిందితులను అరెస్టు చేయాలని, అక్కడ సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరపున విశేష కృషి చేస్తున్నట్లు ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి తద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశం లో ప్రజలనుంచి వినతులు, దళిత సంఘాల సభ్యులు పలు అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. అన్ని సమస్యలను వారం లో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదికారులు, ఆర్డీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనపై విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం

సిర్గాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రేరణ సంస్థ నిర్వాహకులు సంతోష్ కుమార్, స్వప్న విద్యార్థులకు సత్ప్రవర్తన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక అవగాహన కల్పించారు. ఇందులో వారు మాట్లాడుతూ తోటి విద్యార్థులతో సోదర భావంతో కలసి మెలసి నీతి, నిజాయితీ, ఉండాలని, ఆడపిల్లల పట్ల సోదర భావంతో మర్యాదగా ఉండాలన్నారు. విద్యార్థులకు పట్టుదల, కృషి వంటి అనేక అంశాల పైన వారిలో ప్రేరణ కల్పించారు. విద్యార్థులకు మంచి సూచనలు అందించిన సంతోష్ కుమార్ ను మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



# సంకల్పం ఉంటే అన్ని సాధ్యమే





**-నిరూపించిన కొల్చారం భక్తులు**
**-కాంక్రిట్, మట్టి పనులు పూర్తి**
**-హన్ మాన్ ఆలయం వద్ద నూతన శోభ**

కొల్చారం ( ప్రజాజ్యోతి )

సంకల్పం ఉంటే ఏదైనా సాద్యం కానిది లేదనేది నిరూపించారు.ఆధ్యాత్మిక భక్తులు, గ్రామ పెద్దలు అనుకున్నదే తడవుగా పనిని పూర్తి చేశారు.మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా ఆలయం చుట్టూ మరమ్మత్తు పనులకు గ్రామస్తుల సమిష్టి నిర్ణయంతో ముందుకు కదిలారు.కాగా శనివారం నాడు హనుమాన్ మందిరం ఇరువైపులా ట్రాక్టర్ లతో మట్టిని పోసి డోజర్ తో చదును చేశారు. ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఆలయ ప్రాంగణంలో పనికిరాని మొక్కలు విపరీతంగా పెరగడంతో ఆలయ ప్రాంగణం ఇబ్బందికరంగా మారింది దింతో గ్రామస్తులంతా ఏకమై శాశ్వత పరిష్కారం చేపట్టారు. సమన్వయంతో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని ఆలయ ప్రాంగణం చుట్టూ కాంక్రీట్ పనులను, ఆలయం ముందు భాగంలో మట్టితో చదును చేసి పూజకు అవసరమయ్యే మొక్కలను నాటారు .విజయ దశమి ( దసరా ) పర్వదినం రోజున ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి సాయంత్రం హన్ మాన్ ఆలయానికి చేరుకొని దర్శనం చేసుకుంటారు,కాగా మూడు రోజుల పాటు మరమ్మత్తు పనులు చేపట్టడం తో నూతన శోభ సంతరించుకుంది. అయితే పనులలో అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవన్న గారి శేఖర్, జి మహేశ్వర్ రెడ్డి, జి రాజిరెడ్డి, నింగోల చెన్నయ్య, పెద్దపురం అశోక్, రమేష్, ఆకుల సిద్దిరాములు, సంజీవరావు,ఆశన్న గారి శ్రీశైలం , చిన్న రాములు, కమ్మరి దశరథం, భాస్కర్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో లో పరిశుద్ధ ఆట కెక్కించిన అధికారులు ప్రజలు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం





**-మురుగునీరు వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేయండి మహాప్రభు అంటున్న కాలనీవాసులు**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 28:

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మురుగునీరు చేరి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న సాయి నగర్ కాలనీవాసులు పట్టించుకోని అధికారులు. ప్రజాప్రతినిధులు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు మా బాధ మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు అని అంటున్న ఎర్రవల్లి సాయి నగర్ కాలనీ వాసులు. ఎక్కడ చెరువు కాదు ఇది మన ఎర్రవల్లి సాయినగర్ కాలనీ ఎర్రవల్లిలో ఒక ద్వీపంలా చుట్టూ ముట్టి చుట్టుపక్కల ఇళ్ల వాళ్ళు కనీసం వాళ్ల ఇంటికి వెళ్లడానికి నడకదారి కూడా లేకుండా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.చుట్టుముట్టు ఒక ద్వీపంలా కనిపిస్తుంది.కాలిని వాసులు చాలా రోగాలకు గురవుతున్నారు.అక్కడ దోమలు చేరి వివిధ రోగాలు వస్తున్నాయి అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంతమందికి చెప్పిన నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోకుండా ఉంటున్నారు.దాని వల్ల తీవ్రమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుంది.మరి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు అర్థం కావడం లేదు ఈ మురికి నీరు వెళ్లిపోవడానికి మార్గం వెంటనే ఏర్పాటు చేయాలి కావున తక్షణమే చర్య తీసుకుని అధికారులు అక్కడ మురుగు నీరు క్లియర్ చేయించి ప్రజలకు సహకారం అందించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. బొనుగుల బట్టి దగ్గర నుండి చుట్టూ ముట్టు ఉన్న ఏ ఇంటికి వెళ్లాలన్న నరకయాతనగా ఉన్నది పలుమార్లు ఎంతమందికి చెప్పిన పట్టించుకునే నాధుడే లేడు తూతూ మంత్రంగా అధికారులు వచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లారు తప్ప పనులు మాత్రం చేయలేదు.ఇది ఇలాగే కొనసాగితే మేము ధర్నా చేయడానికి కూడా సిద్ధమని కాలనీవాసులు వ్యక్తపరిచారు.జిల్లా కలెక్టర్,ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.



# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధ0 సైదులు**




నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వంతో పాటు ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ రవి వర్ధ0 సైదుల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వినగానే బ్రిటిష్ పాలనపై తిరుగుబాటు చేసిన పౌరుషం గుర్తువస్తుందన్నారు. చావును ధిక్కరించి దేశం కోసం ఉరికొయ్యకు వేలాడిన వీరుడి ప్రాణత్యాగం మదిలో మెదులుతుంది, దేశభక్తిని సిసలైన ప్రతిరూపం, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఎత్తుకొని జాతీయోద్యమన్నీ ఉర్రుతాలదించిన వీరుడు అని అన్నారు. ఐతే తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్ కన్నా కలలు ఈ దేశంలో ఇంకా నెరవేరలేదు అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. నేడు దేశంలో పాలకులు మనుషులను మతాల పేరిట విడగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని, ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచి మెదళ్లను విషపు భావాలతో కలుషితం చేస్తూ, ఉన్మాదులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రశ్నించే చైతన్యాన్ని అలవర్చుకోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నవీన్ శరత్ వెంకటయ్య లక్ష్మణ్ డివైఎఫ్ఐ నాయకులు హరి మహేష్, రామకోటి కళాశాల విద్యార్థులు పావని మహిత అనిత గణేష్ పృథ్వి విద్యార్థులు పాల్గొన్నారు.

# చేపల వేటకు ..వెళ్లి వ్యక్తి మృతి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలో చేపల వేటకు వెళ్లి వట్టపు శేఖర్(47) మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రం లో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి తిమ్మాజీపేట గ్రామానికి చెందిన వట్టేపు శేఖర్ మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయలుదేరి చెరువులో చేపల వేటకు పోయి మృతువాత పడ్డాడు అక్కడ కూలి పని చేస్తున్న మహిళలు గమనించి గ్రామస్థులకు సమాచారం తెలియజేశారు.అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్సై నరేందర్ రెడ్డి తోపాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని చెరువు నుండి శవాన్ని తీసి అనే కోణాల్లో పంచనామ నిర్వహించి, జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించడం జరిగింది. అనంతరం శవాన్ని వారి కుటుంబ సభ్యులను అందజేశారు. మృతునికి ఇద్దరు కుమారులు.. ఒక కూతురు భార్య ఉన్నారని గ్రామస్తులు వివరించారు.గ్రామంలో ఆయన వ్యక్తిత్వాన్ని చెప్పుకొని ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

# దసరా లోపు పనులు పూర్తి చేయాలి





-కలెక్టర్ బదావత్ సంతోష్

(ప్రజా జ్యోతి) వంగూరు సెప్టెంబర్ 28

వంగూరు సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి చివరి దశ నిర్మాణ పనులను దసరా లోపు పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి లైబ్రరీ, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ హాస్పిటల్, రైతు వేదికలో జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం హెలిపాడ్ స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను రానున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాల వారీగా అధికారులను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఏ దశలో ఏ పనులు జరుగుతున్నాయని, వాటిని రానున్న ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చివరి దశలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ పనులను రేపటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పు పై సోలార్ ప్లేట్ల బిగింపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులన్నీ దసరా లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దసరా నాటికి కొండారెడ్డిపల్లి గ్రామ రాష్ట్రంలోనే ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న దేవాలయ పనుల పురోగతి తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామంలోని అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వంగూరు మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కొండారెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కు ఘన సన్మానం

-తనపై మరింత బాధ్యతను పెంచుతున్నారు

-పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి



తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :-

తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ని తాండూరు మండల బీసీ సంఘం అధ్యక్షుడు బసంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి పై తను నిరంతరం ఓ ప్రణాళిక బద్ధంగా ముందుకెళుతున్నామన్నారు. అంతే స్థాయిలో సమీప గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు యువకులు ప్రజా సంఘాల ప్రతినిధులు తనకు అందిస్తున్న సహకారంతోపాటు ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ప్రోత్సాహంతో తనపై మరింత బాధ్యతను పెంచుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు పరుశురాం, జగదీష్, కార్తీక్, దినేష్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# రాజీమార్గంతో సమస్యలు పరిష్కారం





-ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

-జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

రాజీమార్గంతోనే కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో.. జిల్లాలో మూడవ లోక అదాలత్ సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ జిల్లాలో అచ్చంపేట కల్వకుర్తి కొల్లాపూర్ సహా కోర్టు ఆవరణలో 10 బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మూడవ లోక్ అదాలతో భూ తగాదాల కేసులు ఇన్సూరెన్స్, బ్యాంక్ ,బి ఎస్ ఎన్ ఎల్, ఎక్సైజ్ ఎలక్ట్రిసిటీ తో పాటు క్రిమినల్ కేసులు కక్షిదారులు ఈ లోకదాలతో పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. దీని ద్వారా సమయభారం ఖర్చుల తో పాటు ఇరువర్గాలు రాజి పడడం ద్వారా సమాజంలో సుఖంగా జీవనం కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ లోకదాలతో కక్షిదారులు ఉదయం 9 గంటల నుంచి పాల్గొనడం విశేషం అన్నారు. ఈ లోకాదాలతో సైబర్ నేరాలకు పాల్పడిన కేసులు కూడా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ లోక్ అదాలత్ ద్వారా లోతట్టు ప్రాంతం మారుమూల గ్రామంలో జీవిస్తున్న ప్రజలకు కూడా చైతన్యం కలిగించడం జరిగిందన్నారు. అదేవిధంగా సెక్రటరీ జి సవిత మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల కక్షిదారులు రాజీమార్గమే రాజా మార్గమని తద్వారా ఈ లోకాదాలతో కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు

# సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి



కొడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్

కాంగ్రెస్ పార్టీ ఆరు డిమాండ్లలో ఒకటైన ఉచిత విద్యుత్ ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నప్పటికీ అక్కడక్కడ ఇంకా ఉచిత విద్యుత్ బిల్లులు మాకు రావడం లేదని ప్రజలు వాపోతున్న తరుణంలో ప్రజలకు సోలార్ విద్యుత్ వాడకం కోసం రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్ నియోజకవర్గ కొడంగల్ మండలము కొండారెడ్డి పల్లెను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో శనివారం కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి కొడంగల్ కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మరియు విద్యుత్ అధికారులతో కలిసి కొండారెడ్డి పల్లెను సందర్శించి అక్కడి ప్రజలకు సోలార్ విద్యుత్ వాడకం పై అవగాహన కల్పించారు . కార్యక్రమంలో కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా మైనార్టీ మండల అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు , కొండారెడ్డిపల్లి గ్రామ నాయకులు నారాయణరెడ్డి , బసంత్ , శేఖర్, శీను, బుగ్గప్ప, నరేందర్ మరియు కొండారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దసరా లోపు రైతు భరోసా అందించాలి

**- బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి**

జగదేవపూర్, సెప్టెంబర్28(ప్రజాజ్యోతి)



రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి అంకిళ్ల యాదవ రెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యం అని చెప్పి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. వానకాలం పంట పూర్తయినప్పటికీ రైతు భరోసా ఇవ్వలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులు సాగు చేసే వరి పంటలకు బోనస్ ఇస్తామని చ చెప్పిన అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చెప్పి నేటికీ ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, దసరా లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

**-జక్కాపూర్ స్కూలుకు రూ. లక్ష విలువైన జీరాక్స్ మిషన్ అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి**

సిద్దిపేట(చిన్నకోడూరు) ప్రజాజ్యోతి :



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి మంచి పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. లక్ష విలువగల జిరాక్స్ మిషన్ ను ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయనను విద్యార్థులు ఘనంగా ప్రారంభించారు. ఆఫీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిరాక్స్ యంత్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జక్కాపూర్ గ్రామం తో తనకు అనుబంధం ఉందని చిన్ననాటి రోజులను గుర్తు చేశారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు నిర్మాణం చేసుకోవడంలో పాఠశాల స్థాయి ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు. బట్టి చదువులతో కాకుండా ప్రతి అంశాన్ని అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో పాఠశాల కోసం తన వంతుగా సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ, మాజీ సర్పంచ్ పరుశరాములు, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ కోడి దేవేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాట్ల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ పల్లె కనకంబరం పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

# దసర కానుక బతుకమ్మ చీరలేవి

**-విలేకరుల సమావేశంలో మాట్లాడిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు**

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కేవలం కేసీఆర్ కే సాధ్యమని, దసరా పండుగ కానుక బతుకమ్మ చీరల పంపిణీ ఏమైందని టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండలం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దసరా పండుగ సమీపిస్తున్న ఇప్పుటి వరకు చీరల పంపిణి ఊసు ఎత్తుతలేరు గత ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తే బాగాలేవు అని గప్పాలుకొట్టారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మంచి చీరలు ఇస్తాం అన్నారు అధికారంలోకి వచ్చారు ఇచ్చిన హామీని తుంగలోతొక్కారు నగదు పంపిణీ చేస్తాం అని అంటున్నారు అది ఎప్పుడు ఇస్తారో చెప్తాలేరని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్కార్ వ్యవహరిస్తున్న తీరుపై ఆడబిడ్డలు ఎంతో మనోవేదన చెందారని ఈ ప్రభుత్వం మహిళలపై కక్ష్య కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే బతుకమ్మ చీరలకు మంగళం పాడింది మాజీ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణి రాష్ట్రములో మహిళలు దసరా పండుగలా సంతోషంగా జరుపుకునేవారు ఆర్డర్లు లేక నేతన్నల ఇక్కట్లు పడుతు నేతన్నలు ఆత్మహత్యలకుపాల్పడుతున్నారాన్నారు. ఈ ఏడాది చీరల తయారీ కోసం ఆర్డర్లు లేకపోవడంతో రాష్టంలోని నేతన్నల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు మాజీ సీఎం కెసిఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయలతో చేనేత కార్మికులు అన్ని విధాలా అభివృద్ధి చెందారు 2017 నుంచి 2023 వరకు ప్రతి ఏడాదికి కోటి మంది మహిళలకు ఉచితంగా చీరల పంపిణిచేశామన్నారు. గత ప్రభుత్వం చీరల తయారికి ఏడాదికి దాదాపు రూ.300 కోట్లుకు పైగానే మొత్తం రూ. 2.157 కోట్లు కేటాయించిందని ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి మహిళలకు మోసం చేసి ఒక్క మహాలక్ష్మి పథకం అమలు చేశారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలు కనిపిస్తే ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్,మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్,పార్టీ నాయకులు పి స్వామి,కొత్త వెంకటేష్, ప్రశాంత్,అహ్మద్ ఖులేది, గాలి రాజు,కాళ్ళ రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా సంఘ సంస్కర్

**-కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**

యాలాల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి




కెవిపిఎస్ఆధ్వర్యంలో కవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో గుఱ్ఱం జాషువా గారి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ జాషువా 1895,సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య,లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం,చాట్రగడ్డపాడులో జన్మించారు. తల్లిదండ్రులు వేరువేరు కులాలకు చెందిన వారు. తండ్రి యాదవులు,తల్లి మాదిగ,తండ్రి పాస్టర్ గా పనిచేసేవాడు ఈ ఒక్క విషయం చాలు, మూఢాచారాలతో నిండిన సమాజంలో అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కోడానికి. బాల్యం వినుకొండ గ్రామంలో పచ్చని పొలాల మధ్య హాయిగానే సాగింది. చదువుకోడానికి బడిలో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యాయిఅని ఉపాధ్యాయులు,తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు అని అన్నారు. జాషువా ఊరుకొనేవాడు కాదు,నీ తిరగబడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడే వాడని ఆయన 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పనిచేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పనిచేసాడు. ఒకసారి వినుకొండలో జరిగిన ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదివాడు. తక్కువ కులం వాడిని సభలోకి ఎందుకు రానిచ్చారంటూ కొందరు ఆయనను అవమానించారు. ఆయనకు జరిగిన అవమానాలకు ఇది ఒక మచ్చు మాత్రమే. అంటరాని వాడని హిందువులు ఈసడిస్తే, క్రైస్తవుడై ఉండి, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను నిరసించారు. ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించింది. అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన గుర్రం జాషువా గారిని ఆదర్శంగా నేటి సమాజంలో జరుగుతున్నటువంటి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు





**-90 శాతం పెట్టుబడి సహాయం**

**-ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు రవి గౌడ్**

**తాండూర్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:-**

రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో పెట్టుబడి సహాయం అందిస్తుందని ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు రవి గౌడ్ పేర్కొన్నారు . శనివారం రోజు తాండూరు మండలం జిన్గూర్తి గ్రామ శివారులోని ఏకలవ్య ఫౌండేషన్ సహకారంతో శ్రీ నందీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా అయినెల్లి గ్రామ శివారులోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాటు ఆయిల్ ఫామ్ పంట సాగు కోసం 90 శాతం మేరకు ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దీంతో రైతులు అధిక లాభాల బాటలో ఉండేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు .తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తీసుకొన్నారని చెప్పారు. రైతుల సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న రాతపూర్వకంగా నివేదిస్తే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎల్మకన్య ఫౌండేషన్ సహకార సంఘంలో యూరియా, డిఎపి ఎరువులు తక్కువ ధరకు దొరుకుతుందన్నారు. మరోవైపు రైతు రుణమాఫీ సమస్యలపై వ్యవసాయ శాఖ ఏడి రుద్ర మూర్తిని సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి రుద్రమూర్తి,ఏవో కొమురయ్య,ఏఈఓ శివకుమార్,ఏకలవ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ప్రతినిధి నరేందర్, నందీశ్వర రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పి ప్రవీణ్ రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి ఏర్పుల నవిత, ఉపకార్యదర్శి ఎన్నం విజయ్ కుమార్, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు,

# నూతన గ్రంథాలయ చైర్మన్ లకు నీయమమక పత్రం అందజేసిన ఎనుముల తిరుపతిరెడ్డి





**కొడంగల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :**

కోడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి రాజేష్ రెడ్డి , వార్ల విజయ్ కుమార్ లకు గ్రంథాలయ చైర్మన్లుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు . ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కోడంగల్ నియోజకవర్గం బొంరాస్పేట్ మండలానికి చెందిన శేరి రాజేష్ రెడ్డికి వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా , కొడంగల్ నియోజకవర్గ కోస్గి మండలం కు చెందిన వార్ల విజయకుమార్ నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైనందుకు శాలువా పూలమాల తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డితో కలసి వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగు ప్రాముఖ్యత లభిస్తుందన్నాడానికి నిదర్శనం అని కొనియాడారు . కార్యకర్తలందరూ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారిని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎవరు అధైర్యపడవద్దని పార్టీ కోసం పనిచేసిన వారందరినీ గుర్తించు కోవటం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, మండల మైనారిటీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నయుం ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడల రామ్ రెడ్డి , ప ర్సాపూర్ కన్నం శ్రీనివాస్ రెడ్డి , శ్రీశైలం, కన్నం వెంకటేష్ , రుద్రారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లిలో స్వచ్ఛత సేవ కార్యక్రమం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించినప్పుడే పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని సేవ్ ఎర్త్ సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ యాదగిరి అన్నారు. శనివారం ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకుని భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదభరితమైన వాతావరణం అందించే బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందని, విద్యార్థులంతా పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్, శ్రీకాంత్, దేవయ్య, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజమే మానవాళి విముక్తికి మార్గం




**చేర్యాల ప్రజాజ్యోతి :**

నేడు కులాల పేరుతో ,మతాల పేరు తో, ప్రైవేటీకరణ పేరుతో, మానవ మనుగడ ను హరించే విధంగా నేడు బడా కార్పొరేట్లు ప్రభుత్వాల అండతో కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా అందలం ఎక్కుతూ వీరు అనుసరించే విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఇది దేశ ప్రగతికి, ప్రజలకు ఆటంకంగా తయారైందని ప్రజల విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై న ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రస్తుత అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానమేనని గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలపై సిపిఎం కార్యకర్తలు అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని, రైతులను, వ్యవసాయ కూలీలను, గ్రామీణ పేదలను కలుపుకొని ఐక్య సంఘటనతో మార్క్సిజం వెలుగులో పోరాటాలు గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా దండ్ల రమేష్, సోషల్ మీడియా గ్రామ బాధ్యునిగా బొడ్డు ప్రకాష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనుకయ్య, గొర్రె శ్రీనివాస్, ఎస్ డి ఇస్మాయిల్, మోకు ఇంద్రం, ఆముదాల రంజిత్ రెడ్డి, గంధాల బాలు, ధన్న కొమరయ్య, బండ కింది సంపత్, నగేష్, గొలుసుల సురేష్, రాజు, కిరణ్, మౌనిక, లలిత, సువార్త, భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:
తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో హైదరాబాద్ చెంగిచెర్ల లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు కాంగ్రెస్ నాయకులు.ఈ సంధర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచన్ని అందజేశారు.దుబ్బాక నియోజకవర్గంలోని ఎస్సీ కుటుంబాలకు కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించేవిధంగా చొరవ చూపాలని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన సిద్ధిపేట జిల్లా కలెక్టర్,ఎస్సీ కార్పోరేషన్ ఈడి లతో మాట్లాడి దుబ్బాక నియోజకవర్గ ఎస్సీ కుటుంబాలకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సిందం శశికాంత్,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు పంచమి రామస్వామి, కోనాపూర్ గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి వినోద్,మిద్దె బాబు,ఎర్ర వరప్రసాద్ ఉన్నారు.

# జీవో 25 నెంబర్ వెంటనే రద్దు చేయాలి




చిన్నకోదూర్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :
మండల కేంద్రంలోని జడ్పీ.హెచ్.ఎస్ .పాఠశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రేడ్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కోశాధికారి పానుగంటి నర్సింహ చారి మాట్లాడుతూ జీవోను రద్దు చేస్తూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పి.ఎస్. హెచ్ఎం. ఒక తరగతి టీచర్ ను ఇవ్వాలని అన్నారు. పెండింగ్లో. డిఏలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ డిమాండ్ చేస్తున్న మన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఉన్నతమైనటువంటి విద్యా ప్రమాణాలు రావాలంటే తప్పకుండా ప్రాథమిక పాఠశాలలో హైస్కూల్లో మాదిరిగా ప్రతి తరగతికి ఒక టీచర్ను ఒక పిఎస్ హెచ్ఎం ఉండాల్సిందని సూచించారు. ఎస్. జి. టి. యు రాష్ట్ర నాయకులు పద్మా రెడ్డి వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన సాహిత్య శిఖరం డాక్టర్ బోయి విజయభారతి

-ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ బోయి విజయభారతి మృతి తీరనిలోటు

– సీనియర్ జర్నలిస్టు బండారు రాజు



రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
తెలుగు అకాడమీ పూర్వపు డైరెక్టర్ బోయి విజయభారతి అస్తమయం సమాజానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్టు బండారు రాజు అన్నారు. తెలుగు నేలపై బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, మహాత్మ పూలే సంస్కరణ ఉద్యమాలను తన రచనల ద్వారా ప్రచారం చేశారని గుర్తుచేశారు. బోధిసత్వ అంబేద్కర్, మహాత్మ పూలే జీవిత చరిత్రలను రాసి సమాజానికి స్ఫూర్తిని నింపిన మహనీయురాలని ఆయన పేర్కొన్నారు. దళిత బహుజన వర్గాలకు నిరంతరం నిఘంటువులా పనిచేసిన వాళ్లలో ప్రథమురాలిగా బోయి విజయభారతి నిలుస్తుందని అన్నారు. 1967 లోనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలుగు శాఖలో పీహెచ్ డి పట్టా పొందిన రెండో మహిళగా చరిత్ర సృష్టించారని వివరించారు. నిజామాబాద్ గిరీరాజా కాలేజీలో తెలుగు శాఖ అధ్యక్షురాలిగా సుమారు దశాబ్దం పైగానే ఆమె విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారని గుర్తు చేశారు. బహుజన సాహిత్యంలో పరిశోధన ఒకవైపు, మరోవైపు అస్పృశ్యత, కులవివక్షతలపై విమర్శనాత్మకంగా తను రచనలు మనసంగించారని అన్నారు. ఆమె కలం ద్వారా అంధకారంలో ఉన్న సమాజాన్ని వెలుగుల వైపు నడిపించిన చరిత్ర విజయభారతి సొంతమని కొనియాడారు. దళిత బహుజన హక్కుల కోసం పోరాడిన నేత దివంగత బొజ్జా తారకం సతీమణిగా సమాజం పట్ల నిబద్ధత, అంకితభవంతో సాగిన ఆమె జీవిత చరిత్ర నేటి సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన 84 ఏళ్ల వయసులోనూ సాహిత్యం మీద ఉన్న మక్కువతో నా ఆత్మ కథ పేరుతో పుస్తకాన్ని తీసుకువచ్చే క్రమంలోని విజయ భారతి మరణించడం చాలా దురదృష్టకరమని బండారు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుడిగా పని చేసిన కవి బోయి భీమన్న కూతురుగా ఆమె ఎంతో పేరు వ్యాఖ్యాతులు సంపాదించారని అన్నారు. ఆమె భౌతికంగా మన మధ్య లేకున్నా ఆమె సాహిత్యం, ఆలోచన విధానం సమాజానికి నిత్యం తోడుండి సామాజిక, ఆత్మగౌరవ ఉద్యమాలకు దిక్సూచిలా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్గా పనిచేసిన రాహుల్ బొజ్జా విజయభారతి కుమారుడు కావడం విశేషమన్నారు. విజయ భారతి సేవలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన ఆయన పేర్కొన్నారు. ఆమె మరణం దళిత బహుజన వర్గాలకు తీవ్ర లోటని పేర్కొన్నారు.

# పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

-ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

-విద్యాభివృద్ధికి దాతలు కృషి చేయాలి

-మండల విద్యాధికారి ఏ సత్యనారాయణ రెడ్డి

-బాధ్యతలు స్వీకరించి మండల నూతన విద్యాధికారి




రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
పదవ తరగతి పరీక్షల్లో మండలాన్ని జిల్లాలోని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని రాయపోల్ మండల నూతన విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. కొత్తగా ఏర్పడిన రాయపోల్ మండలానికి శనివారం మండల ఎంఆర్సి కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి విద్యార్థులు పాఠశాలొ చదువుకొని పాఠశాలకు గ్రామాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు . మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్నత పాఠశాలలు. ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాల విద్యాభివృద్ధికితన వంతు కృషి చేస్తానని దీనికి ఆయా గ్రామాల్లోని దాతలు. పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. జిల్లాలోని రాయపోల్ మండలాన్ని విద్యాభివృద్ధిలో ముందంజలో ఉంచాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామని ఆయన స్పష్టం విద్యార్థులు చెడు అలవాట్లకు స్వస్తి పలికి ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేట్ స్థాయి ఉన్నత చదువులను ప్రభుత్వ పాఠశాలలో ముందు ఉంచిందని దీనిని ప్రతి విద్యార్థి సద్వినియం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు. ప్రాథమిక. ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు. బేగంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి. పి ఈ టి గోవర్ధన్ రెడ్డి. సి ఆర్ పి లు స్వామి యాదగిరి తదితరులున్నారు.

# రాయపోల్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ రెడ్డి

రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి
రాయపోల్ మండల విద్యాధికారిగా రామ్ సాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సత్యనారాయణ రెడ్డి రాయపోల్ మండల విద్యాధికారిగా శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోనే మండలాన్ని విద్యాభివృద్ధిలో ముందుకు తీసుకుపోతామని ఆయన స్పష్టం చేశారు. ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతోపాటు. గ్రామంలోని యువకులు పూర్వ విద్యార్థులు. సహకారంతో పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని ఇందుకోసం తాము కూడా వారితో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రాణపద్యాలు నాగరాజు. బేగంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి. సిఆర్పిలు యాదగిరి . స్వామి గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అటవీ కళాశాలలో స్వచ్ఛత హీ సేవా హే కార్యక్రమం





**రాయపోల్**

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుకు మద్దతుగా శనివారం నాడు సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల మరియు పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్ల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందమందికి పైగా వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొని కళాశాలలో వ్యర్థంగా ఉన్న పేపర్, ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ సంచులు, కార్బోర్డ్, పెన్నులు, పుస్తకాలను సేకరించి అలంకార వస్తువులను తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఎస్.శ్రీనిధి మాట్లాడుతూ "విద్యార్థులు సమాజానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో చదివినపుడే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. విద్యార్థులు చదువుకుంటూనే సామాజిక స్పృహ అలవర్చుకోవాలి. సమాజం పట్ల ప్రేమ, బాధ్యత కలిగి ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. మనమందరం వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యతనిస్తామో అంతకంటే ఎక్కువ ప్రాధాన్యతను మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ఇవ్వాలి. ఇళ్ళల్లో, కార్యాలయాల్లో, వాణిజ్య, విద్యా సంస్థల్లో వాడిన వస్తువులను నిర్లక్ష్యంగా బయట పడేయకుండా వాటిని పునర్వినియోగించాలి. ప్రతి ఒక్కరూ 3ఆర్ ఫార్ములా రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్‌ను తూ.చ తప్పకుండా పాటించినపుడే స్వచ్ఛమైన పర్యావరణం సాధ్యమవుతుంది. భారత ప్రధాని మోడీ ఇచ్చిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని స్వచ్ఛ పర్యావరణం కోసం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డాక్టర్ శాలిని ముధల్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక బహిష్కరణ చేసిన గౌతోజిగూడ నిందితులందరిని తక్షణమే అరెస్టు చేయాలి

**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**-మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాష్ సంజీవ్**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి**

భారత రాజ్యాంగం ప్రకారం మనుషులందరు సమానమని గౌతోజిగూడ గూడలో డప్పు కొట్టాడాన్ని నిరాకరించిన దళితులను సాంఘిక బహిష్కరణ చెసిన సంఘటన సభ్యసమాజం తలదించుకునె విధంగా వుందని ఈ సంఘటనకు కారణమైన నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలని శనివారం నాడు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా అద్యక్షులు దుబాష్ సంజీవ్ ,కార్యదర్శి దయాసాగర్,ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణు లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారికి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమీషన్ గారికి దళిత కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చెసిన గౌతోజిగూడ బాధితులు నర్సమ్మ,చంద్రం, అర్జున్ కుటుంబ సభ్యులను కలిసి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అండగా ఉండాలని,బాధితులకు రక్షణ కల్పించాలని, ఇక సాంఘిక బహిష్కరణలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు తిసుకునే విదంగా చూడలలని, ప్రధాన నిందితులందరిని తక్షణమే అరెస్టు చేయాలని పొలీసులను అదేశించలని కొరారు. మనుషులందరు సమానమేనని గ్రామస్థులంతా కలిసి మెలసి అన్న దమ్ములుగా జివించె విధంగా ప్రతి నెల చివరన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి చట్టాల పై అవగహన కల్పించి అంటరానితనం పాటించకుండా ప్రజలకు అవగహన కల్పించాలని అర్డిఓ, డిఎస్పిలను చైర్మన్ అదెశించలని కొరారు.



# ఎమ్మెల్సీగా గెలిపించండి.. అండగా నిలుస్తా

**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి వూటూరి నరేందర్ రెడ్డి**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

రానున్న కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిపించండి అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తిరుమల గార్డెన్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు కోసం ఈ నెల 30వ తేదీ నుండి నవంబర్ 6వ తేదీ వరకు పట్టభద్రులు ఎన్రోల్మెంట్ చేసుకోవాలని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ నమోదు కోసం డిగ్రీ మెమో తోపాటు ఆధార్ కార్డును జత చేసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మొదలయ్యాక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం తోపాటు పట్టభద్రులకు అండగా ఉండు, నిరుద్యోగ భృతి అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎలాంటి లాభేపేక్ష లేకుండా నిస్వార్థంతో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలను అందేలా చేస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కూచనపల్లి వాగులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**--గ్రామ రైతులతో కలిసి వాగు వద్ద నిరసన కార్యక్రమం**

**- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

కూచనపల్లి వాగులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని శనివారం వాగు వద్ద స్థానిక రైతులతో నిరసన వ్యక్తం చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తాళ్ల చెరువు ను0డి వచ్చే వరుద నీరు ప్రవాహంతో రైతులు పంట పొలాల దగ్గరకు పోవాలంటే కష్టంగా తయారు అవుతుందన్నారు. వర్ష కాలంలో వరద ప్రవాహంతో వాగు దాటే పరిస్థితి ఉండదని దినితో పంట పొలాలకు రైతులు పోయే పరిస్థితి లేదన్నారు. చాల రోజుల ను%శీ%డి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారని మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గత శాసనసభ ఎన్నికల్లో కూచనపల్లి గ్రామ ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మాటను నిలపెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయిలేని గాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గుళ్ళ మహేష్, రవీందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు నింపకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊర్కోనేది లేదు

**-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

తపస్ పల్లి రిజర్వాయర్ ప్రతిపాధిత ఆయకట్టు పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని పంపింగ్ చేసుకోవడలంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ఆలేరు ప్రాంతంలోని చెరువులు నింపేందుకు తపాస్పల్లి రిజర్వాయర్ను సందర్శించి అక్కడి నుంచి తమ ప్రాంతానికి నీటిని తీసుకుపోయేందుకు మెయిన్ కాల్వల వద్ద ఉన్న గేట్ వాల్వు కార్యకర్తలతో విప్పించడం సరికాదన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలలోని చెరువులను గతంలో విధంగా నింపాలన్నారు. చేర్యాల ప్రాంత ప్రయోజనాల కోసం నిర్మించిన తపాస్పల్లి రిజర్వాయర్ ఇక్కడి రైతులకు ఉపయోగపడ్డ తర్వాత ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లితే బాగుంటుందని, సకాలంలో వర్షాలు లేక ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల అధికారలు తక్షణమే స్పందించి చేర్యాల ప్రాంత చెరువులు నింపాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు.. పంపిణీ



**కోహెడ, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, కోహెడ మండల పరిధిలోని గ్రామాలకు చెందిన 27 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.27 లక్షల 3,132 చెక్కులను కోహెడ తహసీల్దార్ సురేఖ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో.. ఆర్డీఓ తనిఖీలు




**కోహెడ,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

కోహెడ మండల కేంద్రంలోని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సమస్యల్ని తెలుసుకొని, త్వరగా పరిష్కరించాలని సంబధిత అధికారులకు ఆదేశించారు.

## పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి సహకరిస్తా

**-వంగ రాజేశ్వర్ రెడ్డి**



**సిద్దిపేట(నంగునూరు)ప్రజాజ్యోతి:**


నర్మెట్ట గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు శనివారం ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ను మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ ఆలయం అభివృద్ధికి సహకరిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గట్టు బాలయ్య, సభ్యులు గట్టు లక్ష్మయ్య గట్టు రాములు ఆకుల కనకయ్య కాలకుంట్ల రాజు కాలకుంట్ల శ్రీను తేలు రమేష్ తేలు సురేష్ గట్టు బాలరాజు మిట్టపల్లి బాలరాజు మోతకాని అశోక్ అప్పలచెరువు సురేష్ గట్టు బాబు పోశెట్టి మహేష్ రాజేష్ హరీష్ సాయి నరేష్ రాజేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాంసాగర్ వరద కాలువ - గౌరవెల్లి రిజర్వాయర్ కు 1000 కోట్లు నిధులు విడుదల చేయాలి

**-గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ప్రాజెక్టు పూర్తి కాలేదు**
**-గౌరవెల్లి నిర్వాసితులకు అన్యాయం చేసిన కెసిఆర్**
**-నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి పత్రం**
**-సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏకైక గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తికి నిధులు లేక కెనాల్స్ నిర్మాణ పనులు నిలిచిపోయినందున యుద్ధప్రాతికగా పూర్తి చేయుటకు వెయ్యి కోట్ల రూపాయల నిధులు మంజూరి చేయాలని శు క్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, భీందేవరపల్లి, గంగాధర, సిరిసిల్ల మెట్టప్రాంతాలు కరువు ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగు, త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో భారత కమ్యునిస్టుపార్టీ (సిపిఐ) ప్రజా పోరాటాలు1980 నుండి ప్రారంభించడం జరిగిందని ఆ ఉద్యమ ప్రాధాన్యతను గుర్తించిన దివంగత నేత ఇందిరాగాంధీ జనగామ లో జరిగిన భారీ బహిరంగ సభలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుండి మధ్య కాలువ చేపట్టి మెట్టప్రాంతాలకు సాగునీరు అందించబడుతున్నదని ప్రకటించారని ఆ తర్వాత శ్రీరాంసాగర్ వరద కాలువకు శంకుస్థాపన చేయబడినదని అన్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జలయజ్ఞాన్ని చేపట్టి వరద కాలువకు ఇందిరా కాలువగా నామకరణం చేశారని అన్నారు. శ్రీరాంసాగర్ వరద కాలువలో భాగంగా గౌరవెళ్ళి, గండిపల్లి, తోటపల్లి లిఫ్టు కెనాల్, కెనాల్స్‌కు 2007లో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని అనివార్యంగా గత బిఆర్ఎస్ పాలన కెసిఆర్ ప్రభుత్వంలో భూసేకరణ చేపట్టిన పిదప తోటపల్లి రిజర్వాయర్ రద్దు చేయబడి తోటపల్లి రిజర్వాయర్ నుండి లిఫ్టు కెనాల్ పనులు 90 శాతం వరకు పూర్తికాబడి, మిగతా ఫిన్సింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని గత ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా వరద కాలువ పనులను ప్రాధాన్యతనిచ్చి వేగవంతంగా పూర్తిచేస్తామని హామి ఇచ్చి అమలు చేయలేదని కేసిఆర్ ప్రభుత్వంలో గౌరవెల్లి రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచినందువలన అక్కడ కూడా దాదాపు 80శాతం పనులు పూర్తి అయినవని అన్నారు. గుడాటిపల్లి, తెనుగుపల్లి, ఇతర తండాలు ముంపుకు గురవుతున్నందున పునరావాస ప్యాకేజి క్రింద రైతులకు,ప్రజలకు చెల్లించాల్సిన డబ్బులు ఇప్పటికి పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచిపోయాయని గత ఏడాది రిజర్వాయర్‌లో నీళు ్ళ నిల్వచేస్తారని ఆశించినా, అమలు కాలేదని గ్రామాలు ఖాళీ చేయలేక వేరే ప్రదేశానికి వెళ్లడానికి పూర్తిస్థాయిలో డబ్బులు రాన్నందున నిర్వసితులు దిక్కుతొచని స్థితిలో వున్నారని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలు దినదిన గండంగా బ్రతుకులు వెల్లదీస్తు గండిపల్లి రిజర్వాయర్ పనులు కేవలం 50శాతం వరకు మాత్రమే పూర్తి కావడం బాధాకరమని ఆవేధన వ్యక్తం చేశారు. నిధుల లేమితో ప్రాజెక్టు నిర్మాణం పనులు నిలిచిపోయి రిజర్వాయర్ పనులను ఈ వేసవి కాలములో పూర్తి చేయబడినచో జూన్, జూల్కెలలో నీళ్లు నిల్వ చేసుకునే అవకాశ మేర్పడుతుందని ఆశించిన గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్ల నుండి కెనాల్స్ కొద్ధి దూరం త్రవ్వబడి కేవలం 55 శాతం పూర్తి అయ్యాయని జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్‌కు వెళ్ళాల్సిన కెనాల్ పనులకు ఇప్పటికి భూసేకరణ పూర్తికాలేదన్నారు.



ఇంకా కొంతమంది గౌరవెల్లి నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజి ఇవ్వవలసి ఉన్నప్పటికీ తోటపల్లి రిజర్వాయర్ ఇందుర్తి నుండి భీందేవరపల్లి వరకు వెళ్లాల్సిన కెనాల్ పనులు 70శాతం మాత్రమే పూర్తి అయినవని తిమ్మాపూర్ (ఎల్‌యండి) మానకొండూరు మండలాలలోని గ్రామాలకు సాగునీరు అందించడానికి కెనాల్స్ పనులు పెండింగ్‌లో ఉండటంతో ప్రజలలో నిరాశ పెరిగిపోతున్నదని పెండింగ్ లో ఉన్న పనులకు ప్రధానంగా రిజర్వాయర్లు, కెనాల్స్, భూసేకరణకు సరిపడే నిధులు మంజూరి చేయాలంటు మెట్ట ప్రాంతమై నచిగురుమామిడి, తిమ్మాపూర్, మనకొండూరు, కోహెడ, హుస్నాబాద్, భీందేవరపల్లి, ఎల్కతుర్తి ప్రాంతాలు తీవ్రమైన కరువు ప్రాంతాలు అయినందున శ్రీరాంసాగర్ వరద కాలువలో భాగంగా గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తి అయినప్పటికీ కెనాల్స్ పూర్తయినప్పటికీ నీళ్లు నిలువ ఉంచుకోవల్సి వచ్చిందని ఎన్‌జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) అభ్యంతరం ఉన్నందున రిజర్వాయర్ పరిధిలోని పునరావాస లాభోక్తులు, భూసేకరణకు, షెడ్లకు డబ్బులు చెల్లించనందున నిధులు మంజూరి చేసి ఉన్నందున తక్షణమే చెల్లింపులు జరిపి యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్యాకేజి 3 ఇందుర్తి కెనాల్స్‌కు సంబంధించి చిగురుమామిడి మండలం రేకొండ మీదుగా భీందేవరపల్లి వరకు కాలువకు కల్వర్ట్ సిమెంట్ పనులు పూర్తి చేయడానికి రూ. 300 కోట్లకు ప్రతిపాదనలున్నందున పూర్తి చేయడానికి నిధులు మంజూరి చేయవలసివున్నదన్నారు. గండిపల్లి దాని క్రింది కాలువలు పూర్తి చేయడానికి రూ.300 కోట్లు మంజూరి చేసి పూర్తి చేసి మొత్తం వరద కాలువ ద్వారా ఒక లక్ష 20వేల ఏకరాలకు నీళ్లు ఇవ్వడానికి అవకాశముంటుందని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి నత్తనడకన సాగుతున్న వరద కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని స్వయంగా కలిసి లేఖను అందజేసినట్లు అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## హెచ్‌ఐవి ఎయిడ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ 2024 లో భాగంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తోపాటు హుస్నాబాద్ తెలంగాణ ఆదర్శ మోడల్ స్కూల్ లో హెచ్‌ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ తిరుపతి హెచ్‌ఐవి ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులు సమాజంలో చిన్నచూపు చూడకుండా వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఏఆర్టి ట్రీట్మెంట్ తీసుకున్నవారి జీవిత కాలమ్ పొడిగించుకోవచ్చునని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ



కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఫాదర్ విజయరెడ్డి, తెలంగాణ ఆదర్శ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ విశ్వనాథం, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.